


# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



మెరుగైన సేవల కోసమే రేషనలైజేషన్: డోలా

6

### శివుడికి చంద్రుడి పాలాభిషేకం



2

శివరాత్రి సందర్భంగా గుంటూరు జిల్లా నంబూరు వద్ద నిర్వహించిన 'శివోహం'లో పాల్గొని మహారుద్రాభిషేకంలో భాగంగా పరమశివునికి పాలాభిషేకం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

## పరమశివుని ఆశీస్సులతో..

# సర్వం.. సుభిక్షం

- ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావన అవసరం
- ఆలయాల అభివృద్ధిపై ఎన్డీయేది ప్రత్యేక దృష్టి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటన
- మహాభక్తి ఛానల్ ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం

*పరమశివుని ఆశీస్సులతో రాష్ట్రం, దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించాలి. ఎన్డీయే ప్రభుత్వం దేవాలయాలపై దృష్టిపెట్టింది. ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మన పిల్లలకు ఆధునిక పరిజ్ఞానం ముఖ్యమే. అవన్నీ సంపద సృష్టికి పనికివస్తాయి. దాంతోపాటు ఆధ్మాత్మిక చింతన అవసరం. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధివైపు నడిపిస్తున్నాం. మోదీ, పవన్, నాపై నమ్మకంతో రాష్ట్ర ప్రజలు అఖండ విజయం అందించారు. ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతాం. పేదరికం లేని సమాజ ఆవిష్కరణ నా లక్ష్యం. మన రాష్ట్రం, మన దేశం సుభిక్షంగా, సుసంపన్నంగా ఉండాలని పరమశివుని కోరుకుంటున్నా.'*

మహా భక్తి ఛానెల్

### హిందూ ధర్మ పరిరక్షణా శక్తికావాలి: లోకేష్

5



### అభిమానం.. అపురూపం



*మంగళగిరికి చెందిన తెలుగుదేశం అభిమాని జంజనం మల్లేశ్వరరావు, ఆయన కుమారుడు కార్తికేయ బుధవారం మంత్రి నారా లోకేష్‌ను కలిసి ప్రత్యేక వస్త్రాన్ని బహూకరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సభ్యుల చిత్రాలతో నేసిన చేనేత వస్త్రాన్ని బహుకరించడంపట్ల మంత్రి నారా లోకేష్ సంతోషం వ్యక్తం చేశారు. 'మంగళగిరి నియోజకవర్గంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు తనను కలిసిన తెలుగుదేశం అభిమాని ఆసక్తి చూపడం అభినందనీయం. వారికి పూర్తి సహాయ, సహకారాలు అందించడానికి మా టీమ్ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుంది' అంటూ మంత్రి లోకేష్ ఆనందంగా ట్వీట్ చేశారు.*

# ముగిసిన.. మహా కుంభమేళా!



4

*జనవరి 13న మొదలైన మహా కుంభమేళా.. మహా శివరాత్రి (ఫిబ్రవరి 26)తో ముగిసింది. దీంతో భారీ సంఖ్యలో భక్తులు త్రివేణీ సంగమానికి పోటెత్తారు. గడచిన 45 రోజుల్లో కోట్లాది భక్తులు రాగా.. ఇందులో లక్షలమంది విదేశీయులు భాగస్వామ్యమవడం విశేషం. ఇక చివరి రోజు 'హర హర మహాదేవ' అంటూ భక్తుల నినాదాలతో ప్రయాగ్‌రాజ్ పరిసరాలు మార్మోగిపోయాయి. పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులపై యూపీ ప్రభుత్వం హెలికాప్టర్లతో పూలవర్షం కురిపించింది.*

# ఆధునికం.. అత్యుత్తమం

- మంగళగిరి వంద పడకల ఆసుపత్రి.. రోల్‌మోడల్ కావాలి
- ప్రశాంత వాతావరణంలో వైద్యులు పనిచేసేలా తీర్చిదిద్దండి
- ప్రజలకు అత్యుత్తమ వైద్యం అందేలా చర్యలు తీసుకోండి..
- ఆసుపత్రి భవన నమూనాపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



4



## గురు శిష్యులిద్దరిదీ ఒకటే బాట!



ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు అహంకారంతో వ్యవహరించిన గురుశిష్యులు కేసీఆర్, జగన్.. ఒకే బాటన నడుస్తున్నారు. సీఎంలుగా అధికారదర్పం వెలగబెట్టిన ఇద్దరూ.. నేడు అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడానికి కిందామీదా పడుతున్నారు. (ప్రత్యేక వ్యాసం 6లో)

చైతన్యరథం

## పరమశివుని ఆశీస్సులతో

# రాష్ట్రం సుభిక్షం



ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావన అవసరం - ఆలయాల అభివృద్ధిపై ఎన్డీయేది ప్రత్యేక దృష్టి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఉద్ఘాటన - మహాభక్తి ఛానెల్ ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం



నంబూరు (చైతన్య రథం): పరమశివుని ఆశీస్సులతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. మహాశివ రాత్రి పర్వదినంలో మహా గ్రూప్ ఆధ్వర్యంలో మహా భక్తి చానల్ ప్రారంభం కావడం సంతోషాన్ని కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. రంజని అఖాడా మహామండలేశ్వర్ స్వామి కైలాసానంద గిరిజీ మహరాజ్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని, మహా టీవీ వంశీని, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. గుంటూరు జిల్లా నంబూరు నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా జరిగిన మహా టీవీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహా భక్తి చానల్‌ను ప్రారంభించారు. మహా రుద్రాభిషేకంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ‘పవిత్ర కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలందరికీ శివరాత్రి శుభాకాంక్షలు. కైలాసానంద గిరిజీ మహారాజ్‌తో ఉంటే ఎంతో శక్తి వస్తోంది. దీక్షతో ఆయన కుంభమేళా ఘనంగా నిర్వహించారు. ఆంధ్రజ్యోతిలో రిపోర్టర్‌గా పనిచేసిన వంశీ మహా టీవీని నడిపించడం గొప్ప విషయం.


మహాభక్తి చానల్ ఏర్పాటుతో వంశీ చరిత్ర సృష్టించాడు. చిన్న చిన్న వ్యక్తులు కూడా అసాధారణమైన శక్తులుగా తయారవుతారు అనడానికి వంశీ ఉదాహరణ. వంశీ నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడే వ్యక్తి. వంశీ ఎవరికీ భయపడడు. మహా భక్తి చానల్ ద్వారా ఓవైపు ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం తీసుకువస్తూ మరోవైపు విలువలు కాపాడే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.

### భగవంతుని ధ్యానిస్తే ఒత్తిడి మాయం

నేడు ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు అందరిలో ఒత్తిడి ఎక్కువవుతోంది. దేవునిపై భారం వేసినప్పుడు ధైర్యం వస్తుంది. ఒకప్పుడు చిన్న ఆపరేషన్ కోసం అమెరికా వెళ్లేవాళ్లం. కానీ నేడు ఏఐ సాయంతో మెరుగైన సేవలు పొందుతున్నాం. మనశ్శాంతికి మాత్రం ఎటువంటి మందూ లేదు. ఇందుకు దేవుని ఆరాధనే ఒక్కటే పరిష్కారం అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### పేదరికంలేని సమాజమే నా లక్ష్యం

‘ఎన్డీయే ప్రభుత్వం దేవాలయాలపై దృష్టిపెట్టింది. ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మన పిల్లలకు ఆధునిక పరిజ్ఞానం ముఖ్యమే. అవన్నీ సంపద సృష్టికి పనికివస్తాయి. దాంతోపాటు ఆధ్మాత్మిక చింతన కూడా అవసరం. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధివైపు నడిపిస్తున్నాం. మోదీ, పవన్, నాపై నమ్మకంతో రాష్ట్ర ప్రజలు అఖండ విజయం అందించారు. ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతాం. పేదరికం లేని సమాజ ఆవిష్కరణ నా లక్ష్యం. మన రాష్ట్రం, మన దేశం సుభిక్షంగా, సుసంపన్నంగా ఉండాలని ఆ పరమశివుని కోరుకుంటున్నా’ అని సీఎం చంద్రబాబు అన్నారు.










చైతన్యరథం























# ఆధునికం.. అత్యుత్తమం

- మంగళగిరి వంద పడకల ఆసుపత్రి.. రోల్‌మోడల్ కావాలి
- ప్రశాంత వాతావరణంలో వైద్యులు పనిచేసేలా తీర్చిదిద్దండి
- ప్రజలకు అత్యుత్తమ వైద్యం అందేలా చర్యలు తీసుకోండి..
- ఆసుపత్రి భవన నమూనాపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



ఉండవల్లి (చైతన్య రథం): మంగళగిరి చినకాకాని వద్ద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రిని దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఆసుపత్రి భవన నమూనాపై అధికారులతో మంత్రి సమీక్షించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవన నమూనాను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. మంత్రి మాట్లాడుతూ.. మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి. అత్యాధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దాలి. వంద పడకల విభాగంలో దేశానికి రోల్ మోడల్‌గా ఆసుపత్రి నిలవాలి. ప్రశాంత వాతావరణంలో వైద్యులు పనిచేసేలా ఉండాలన్నారు. రోగులకు అత్యుత్తమ వైద్యం అందించేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలని సూచించారు.

ఆసుపత్రిలో వైద్య సేవలు పొందేందుకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. డాక్టర్లు, పేషంట్లు, విజిటర్స్ కోణంలో జోన్లు రూపొందించాలని అధికారులకు సూచించారు. పేరెన్నికగన్న ఆసుపత్రుల భవన నమూనాలను పరిశీలించి అందకనుగుణంగా మార్పులు, చేర్పులు చేయాలన్నారు. అన్ని రకాల ఆధునిక వసతులు ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు. పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాను రూపొందించాలని సూచించారు. సమావేశంలో ఏపీఎమ్ఎస్ఐడీసీ (ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) సీఈ జి సుధాకర్ రెడ్డి, ఎస్ఈ వి చిట్టిబాబు, ఈఈ సీవీ రమణ, భార్గవ్ గ్రూప్ చీఫ్ ఆర్కిటెక్చర్ నిఖిల, ఏపీఎమ్ఎస్ఐడీసీ డీఈఈ ఎమ్ హనుమంతరావు నాయక్, ఏఈ జి గోపీచంద్, ఏఈ కె శివ సత్యనారాయణ, భార్గవ్ గ్రూప్ డీజీఎమ్ ఏ శ్యామ్‌కిషోర్, సీనియర్ ఇంజనీర్ డి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మహా కుంభమేళా!

ప్రయాగ్‌రాజ్: జనవరి 13న మొదలైన మహా కుంభమేళా.. మహా శివరాత్రి (ఫిబ్రవరి 26)తో ముగిసింది. దీంతో భారీ సంఖ్యలో భక్తులు త్రివేణీ సంగమానికి పోటెత్తారు. గడచిన 45 రోజుల్లో కోట్లాది భక్తులు రాగా.. ఇందులో లక్షలమంది విదేశీయులు భాగస్వామ్యమవడం విశేషం. ఇక చివరి రోజు 'హర హర మహాదేవ' అంటూ భక్తుల నినాదాలతో ప్రయాగ్‌రాజ్ పరిసరాలు మార్మోగిపోయాయి. పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులపై యూపీ ప్రభుత్వం హెలికాప్టర్లతో పూలవర్షం కురిపించింది. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఇటీవల శాసనమండలిలో మాట్లాడుతూ.. మక్కాకు ఏడాదికి 1.4 కోట్ల మంది, వాటికన్ సిటీకి 80 లక్షలమంది సందర్శిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఈక్రమంలో అయోధ్యకు గడిచిన 52 రోజుల్లో 16 కోట్లమంది దర్శించుకున్నారని వెల్లడించారు. యూపీ ప్రభుత్వం అంచనా ప్రకారం.. మహాశివరాత్రి సాయంత్రం వరకే 1.32 కోట్లమంది ప్రయాగరాజ్‌ను సందర్శించారు. చివరి రోజు పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులపై దాదాపు 20 క్వింటాళ్ల పూలను హెలికాప్టర్ల సాయంతో వెదజల్లారు. భారత్, చైనా వినా ప్రపంచంలో అన్ని దేశాల జనాభాకంటే ఎక్కువమంది ప్రయోగింజ్‌ను సందర్శించినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్ర మంత్రులు, సినీ ప్రముఖులు మహా కుంభమేళాకు హాజరయ్యారు. 37వేల మంది పోలీసులు, 14 వేలమంది హెూంగార్డులు భద్రతా విధులు నిర్వర్తించారు. 2750 ఏఐ-ఆధారిత సీసీ టీవీలు, మూడు జల్ పోలీస్ స్టేషన్లు, 18 జల్ పోలీస్ కంట్రోల్ రూములు, 50 వాచర్లతో భద్రతను పర్యవేక్షించారు. యాంటీడ్రోన్ వ్యవస్థ, ఏఐ ఆధారిత కెమెరాలతో పాటు 40 హెక్టార్ల విస్తీర్ణంలో మహాకుంభ్ నగర్ పేరుతో తాత్కాలికంగా ఓ జిల్లానే ఏర్పాటు చేశారు.



## ప్రతిభకు పట్టం!








పెయింటింగ్‌లో భిన్నమైన శైలితో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన మంగళగిరికి చెందిన పఠాన్ జైనబ్ ఖాన్ బుధవారం మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. ఆమె 7 గంటలపాటు శ్రమించి, 318 విస్తరాకులను ఒకటిగా చేసి సర్దార్ భగత్ సింగ్ చిత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జైనబ్‌ఖాన్‌కు అభినందనలు తెలిపిన లోకేష్.. 'నా నియోజకవర్గానికి చెందిన జైనబ్ ఖాన్ ఈ రికార్డు సాధించడం గర్వంగా భావిస్తున్నా' అంటూ ఎక్స్ వేదికపై ట్వీట్ చేశారు.

## శివుడి ఆశీస్సులు నిండుగా ఉండాలి

### మంత్రి ఆనం మహాశివరాత్రి శుభాకాంక్షలు

అమరావతి(చైతన్యరథం): ప్రతి ఇల్లు ఓంకార నాదంతో మారుమ్రోగాలని, లయకా రుని కరుణ కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఆకాంక్షించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కుని రాష్ట్ర ప్రజలకు ఆయన శుభా కాంక్షలు తెలిపారు. బోళా శంకరుడు, కాశీ విశ్వేశ్వరుడు, సర్వాం తర్యామి అయిన మహాదేవుడు ఎల్లవేళలా దివ్య ఆశీస్సులు ప్రజలందరికీ ప్రసాదించాలని ..రాష్ట్ర మొత్తం ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రంతో, ఓంకార డమరుక నాదాలతో మారుమ్రోగుతూ మహాదేవుడిని ప్రార్థించాలని మంత్రి కోరారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై, రాష్ట్ర ప్రభు త్వంపై, రాష్ట్ర ప్రజలపై ఆ పరమశివుని దివ్య ఆశీస్సులు నిండుగా ఉండాలని, సకల శుభాలు అందించాలని కోరుకున్నారు.



### మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మంత్రి కందుల దుర్గేష్ రాష్ట్ర ప్రజల కు శుభాకాంక్షలు తెలిపారు. శివునికి అభిషేకాలు, పూజలు, ఉపవాసాలు, జాగరణలు నిర్వహించి శివుడి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. మహాశివరాత్రి రోజున ఆ శివపార్వతుల అనుగ్రహం ప్రజలపై, రాష్ట్రంపై ఉండాలని మంత్రి కందుల దుర్గేష్ కోరుకున్నారు. లయకారుడు, భోళా శంకరుడు, లింగోద్భవం జరిగిన మహా శివరాత్రి పర్వదినాన పరమశివుని కరుణ, కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షం గా ఉండాలని కోరుకున్నారు. శివుడి నామస్మరణతో ప్రజలు ఆయురారోగ్యాల తో ఆనందంగా ఉండాలని భగ వంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

### మంత్రి సత్యకుమార్ శుభాకాంక్షలు

మహాశివరాత్రి సందర్భంగా వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తవత్సలుడు, భోళా శంకరుడైన ఆ పరమేశ్వరుడు ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. రాష్ట్రాన్ని ఆరోగ్య, ఆనంద, ఆదాయ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేలా కరుణించాలని కోరుకున్నారు.

## మహా భక్తి ఛానెల్

# గొప్ప శక్తిగా మారాలి

### ‘శివోహం’లో మంత్రి లోకేష్ ఆకాంక్ష








అమరావతి (చైతన్య రథం): శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన మహాశివరాత్రిన ప్రారంభమవుతున్న మహా భక్తి ఛానెల్ గొప్ప శక్తిగా అవతరించాలని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. మహాన్యూస్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కాజ సమీపంలోని శ్రీ దశావతార టెంపుల్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన శివోహం, మహా భక్తి ఛానల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహా భక్తి టీవీ సాంగ్‌ను ఆవిష్కరించారు. ఉపనిషత్తుల సారాంశాన్ని తెలిపే వెబ్ సైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. ‘అందరికీ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు. మహాశివరాత్రి రోజున మహా భక్తి ఛానెల్ ప్రారంభంకావడం సంతోషంగా ఉంది. కార్యక్రమానికి వచ్చిన నిరంజనీ పీఠాధీశ్వర్ స్వామీజీ శ్రీశ్రీశ్రీ మహా మండలేశ్వర్ కైలాసానంద గిరిజా మహారాజ్‌కు భక్తి పూర్వక నమస్కారాలు. శ్రీశ్రీశ్రీ మహామండ లేశ్వర్ కైలాసానంద గిరిజా మహారాజ్‌ను ఇలా కలవడం, ఆశీర్వాదం తీసుకోవడం గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. చంద్రబాబు అరెస్ట్ తర్వాత నా ఆలోచన మారింది. శివుడిపై భక్తి పెరిగింది. రాముడిలానే కాదు, అప్పుడప్పుడు శివుడిలా మారాలి. శివుడి గురించి తెలుసుకొని నేను ఎన్నో విషయాలు ఫాలో అవుతున్నాను. నేను రోజూ సమావేశాలు పెట్టుకునే రూమ్‌లో కూడా శివుడి విగ్రహం ఉంటుంది. ప్రతి రోజూ శివుడిని పూజిస్తాను. శివుడిని తలచుకున్నా, అయన విగ్రహాన్ని చూసినా నాకు ధైర్యం వస్తుంది. నేను యువగళం పాదయాత్ర మొదలుపెట్టినప్పుడు నడవలేనంటూ విమర్శలు చేశారు. నేను శివ భక్తుడిని. 226 రోజులు.. 3,132 కిలోమీటర్లు నన్ను శివుడే నడిపించాడు. సత్యం.. శివం.. సుందరం. శుభాలను ఇచ్చేవాడు.. శివుడు. అందరికీ సంతోషాన్ని పంచేవాడు శివుడు. మానవత్వం... శివతత్వం. విషాన్ని మింగి అందరికీ అమృతం పంచిన ఆదిదేవుడు శివుడు. ధ్యానం.. మౌనం.. జ్ఞానం తప్ప వేరే అలంకారాలు ఉండవు. భక్తి తప్ప మరే కానుకలు అక్కరలేదు. కోరిన కోర్కెలు తీర్చే భోళా శంకరుడు. అర్ధ నారీశ్వరుడు రూపంలో మహిళల గొప్పతనం, మహిళల్ని గౌరవించాలని మనకు నేర్పింది శివుడే’ అన్నారు. ఒక సామాన్య జర్నలిస్టుగా కెరీర్ ప్రారంభించి.. నేడు మహా గ్రూప్ ఛానెళ్లకు మేనేజింగ్ డైరెక్టరుగా ఎదిగిన మారెళ్ల వంశీకృష్ణను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. మహా కుంభమేళా ఆఖరి రోజున, మహా శివరాత్రి పర్వదినాన మొదలైన మహా భక్తి ఛానెల్ హిందూ ధర్మాన్ని కాపాడటానికి కృషి చేయాలన్నారు. ఛానెల్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని యాజమాన్యానికి, సిబ్బందికి మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.








# సినీనటుడు పోసాని అరెస్ట్

హైదరాబాద్: సినీ నటుడు పోసాని కృష్ణ మురళిని పోలీసులు అరెస్టు చేశారు. రాయదుర్గం మైహోం భుజా అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న పోసానిని ఏపీలోని రాయచోటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాయదుర్గం పోలీసులకు సమాచారం ఇచ్చిన తర్వాత పోసానిని రాయచోటి పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నట్టు సమాచారం. ఏపీలోని వివిధ పోలీస్ స్టేషన్లలో అతనిపై పలు కేసులు ఉన్నాయి. ఓబులవారిపల్లి పీఎస్‌లో సెక్షన్ 196, 353(2), 111 రెడ్‌విత్ 3(5) కింద పోసానిపై కేసు నమోదైంది. కులాల పేరుతో దూషించడం.. ప్రజల్లో వర్గ విభేదాలు సృష్టించారని పోసానిపై కేసు నమోదైంది. పోసాని కృష్ణమురళిని పోలీసులు అన్నమయ్య జిల్లా రాజంపేటకు తరలిస్తున్నారు. రేపు రాజంపేట అడిషనల్ మెజిస్ట్రేట్ ఎదుట ఆయనను హాజరుపరచనున్నారు.



తొలుత అరెస్టు చేయడానికి వచ్చిన పోలీసు అధికారులతో పోసాని వాగ్వాదానికి దిగారు. తనదైన శైలిలో వ్యవహరిస్తూ ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయడంతో పోలీసులు అతి కష్టం మీద అదుపులోకి తీసుకున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఏపీఎఫ్‌టీడీసీ చైర్మన్‌గా పనిచేసిన పోసాని రెచ్చిపోయారు. ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తోపాటు మంత్రి నారా లోకేష్‌ను అసభ్యకరంగా దూషించారు. కూటమి నేతల ఫిర్యాదు మేరకు పోసానిపై సీఐడీ కేసు నమోదు చేసింది. ఏపీలో పలు పోలీస్ స్టేషన్‌లలోనూ ఆయనపై కేసులు నమోదయ్యాయి. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని ఏకవచనంతో సంబోధించడమేగాక, తిరుమల కొండపై దోపిడీ చేయడానికి వచ్చారంటూ పోసాని అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో పోసానిపై బాపట్ల, అనంతపురం, పల్నాడు జిల్లా నరసరావుపేట, చిత్తూరు జిల్లా యాదమరి, తిరుపతి జిల్లా పుత్తూరులో పోలీసులకు ఫిర్యాదులు అందాయి. సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా ఘోర పరాజయం తర్వాత.. పోసాని విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రాజకీయలకు దూరంగా ఉంటానని ప్రకటించిన విషయం తెలిసిందే.

## సత్యవర్ధన్‌ను హైద్రాబాద్, విశాఖకు తీసుకెళ్లింది ఎవరు?

### మాజీ ఎమ్మెల్యే వంశీకి పోలీసుల ప్రశ్నలు



విజయవాడ (చైతన్య రథం): వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి రెండో రోజు కస్టడీ విచారణ కొనసాగింది. నగరంలోని కృష్ణలంక పీఎస్‌లో వంశీని పోలీసులు విచారించారు. ఆయనతోపాటు మరో ఇద్దరు నిందితులు శివరామకృష్ణ ప్రసాద్, లక్ష్మీపతిని కూడా పీఎస్‌కు తీసుకొచ్చారు. వంశీతోపాటు మిగిలిన ఇద్దరిని ముగ్గురు ఏసీపీలు వేర్వేరుగా విచారించారు. సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల వెనుక ఎవరున్నారని పోలీసులు ఆరా తీశారు. సాంకేతిక సాక్ష్యాల ఆధారంగా నిందితుల నుంచి సమాధానాలు రాబట్టేందుకు ప్రయత్నించారు. సత్యవర్ధన్‌ను హైదరాబాద్, విశాఖకు ఎవరు తీసుకెళ్లారని వంశీని ప్రశ్నించినట్టు సమాచారం. సాయంత్రం 5 గంటల వరకు విచారణ కొనసాగింది.

చైతన్యరథం

# గోదావరి స్నానానికి వెళ్లి.. ఐదుగురు యువకుల దుర్మరణం

## దుర్ఘటన బాధాకరం: మంత్రి దుర్గేష్



తాళ్లపూడి (చైతన్య రథం): తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడిలో విషాదం చోటుచేసుకుంది. గోదావరిలో స్నానానికి దిగి ఐదుగురు యువకులు మృతిచెందారు. మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 11మంది యువకులు గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లారు. నదిలో లోతుగావున్న ప్రదేశాన్ని గుర్తించకపోవడంతో వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగిపోయారు. ఈ క్రమంలో ఒకరినొకరు రక్షించుకునే ప్రయత్నంలో ఆ ఐదుగురూ గల్లంతై ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతులు టి పవన్ (17), పి దుర్గాప్రసాద్ (19), పి సాయి కృష్ణ (19), ఎ పవన్ (19), జి ఆకాశ్ (19)గా గుర్తించారు. వీరంతా కొవ్వూరు, తాళ్లపూడి, రాజమహేంద్ర వరంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు. యువకులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో విషాద ఛాయలు అలముకున్నాయి. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవకుమార్ గాలింపు చర్యలను పర్యవేక్షించారు.

శివరాత్రి పర్వదినాన దురదృష్టకర ఘటన చోటుచేసుకోవడం దిగ్భ్రాంతికి గురి చేసిందని మంత్రి కందుల దుర్గేష్ వ్యాఖ్యానించారు. రెస్క్యూ టీంలు గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలను వెలికితీశాయని, కొవ్వూరు ప్రభుత్వాసుపత్రిలో యువకుల మృతదేహాలను చూసినపుడు మనసు కలచి వేసిందన్నారు. బాధిత కుటుంబాలకు దుర్గేష్ ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ.. సురక్షిత ఘాట్లలో స్నానాలకు దిగివుంటే ప్రమాదం తప్పి ఉండేదన్నారు. బాధిత కుటుంబాలకి ప్రభుత్వం తరపున ఎక్స్‌గ్రేషియా అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పుణ్య స్నానాలు ఆచరించే సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 2027 గోదావరి పుష్కరాలనాటికి ఘాట్లన్నీ సురక్షితంగా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ప్రమాద ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని దుర్గేష్ పేర్కొన్నారు.

# మెరుగైన సేవలకోసమే సచివాలయ ఉద్యోగుల రేషనలైజేషన్

## మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



అమరావతి (చైతన్య రథం): గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను పటిష్టం చేసి ప్రజలకు మెరుగైనసేవలు అందించేందుకే ఉద్యోగుల్ని రేషనలైజేషన్ చేస్తున్నామని గ్రామ, వార్డు సచి వాలయాలు మరియు వాలంటీర్ల శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ విలేజ్ అండ్ వార్డ్ సెక్రటేరియట్ సర్వీసెస్ అసోసియేషన్ సభ్యులు మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లను సచివాలయం ప్రాతిపదికన కాకుండా క్లస్టర్‌వారీగా రేషనలైజేషన్ చేసి అర్హులైన వారికి పదోన్నతి కల్పించాలని మంత్రిని కోరారు. డిజిటల్ అసిస్టెంట్లకు పిఎస్ గ్రేడ్ 5తో పాటు ఇతర డిపార్ట్‌మెంట్లలోకి జూనియర్ అసిస్టెంట్ మరియు సబ్ రిజిస్టర్ ఆఫీసులో సమాన హోదా కలిగిన పదోన్నతి కల్పించాలన్నారు. వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు ఇన్ సర్వీస్ బి.ఎడ్‌లో అవకాశం కల్పించడం వలన వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌తో పాటుగా విద్యాశాఖలో కూడా అవకాశం కల్పించాలని, సీనియర్ అసిస్టెంట్ పేస్కేల్‌తో కూడిన పదోన్నతి కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ.... రేషనలైజేషన్ ప్రక్రియపై ఇప్పటికే ఉద్యోగ సంఘాల అభిప్రాయాలు తీసుకున్నామని, దీనిపై సీనియర్ అధికారులతో కమిటీ వేసి చర్చించి ఉద్యోగులందరికీ న్యాయం జరిగేలా రేషనలైజేషన్ చేస్తామని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ విలేజ్ అండ్ వార్డ్ సెక్రటేరియట్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు జివివి రాఘవరెడ్డి, ఉపాధ్యక్షుడు బి అఖిల్, చాంద్ బాషా, రాజశేఖర్, గంగుల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# గురు శిష్యులిద్దరిదీ ఒకటే బాట!

ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు అహంకారపూరితంగా వ్యవహరించిన గురుశిష్యులు కేసీఆర్, జగన్.. ఒకే బాటలో నడుస్తున్నారు. నాడు ముఖ్యమంత్రులుగా అధికారదర్పం వెలగబెట్టిన ఇద్దరు నేతలు.. నేడు ప్రతిపక్షంనుంచి అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడానికీ ఇష్టపడటం లేదు. తెలంగాణలో ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్‌కు గుర్తింపు ఉంది. ప్రతిపక్ష హెూదాకు తగిన సంఖ్యాబలం కూడా వుంది. ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌రెడ్డికి ప్రతిపక్ష హోదా పొందడానికి అవసరమైన సంఖ్యాబలాన్ని ప్రజలివ్వలేదు. అసెంబ్లీలో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఉండటాన్ని తట్టుకోలేని కేసీఆర్.. శాసనసభ సమావేశాలకు హాజరు కావడంలేదు. సంఖ్యాబలం లేకపోయినా తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా ఇవ్వకుంటే.. శాసనసభకు హాజరు కాబోనని జగన్‌రెడ్డి అసంబద్ధ వాదన చేస్తున్నారు. హోదా ఇవ్వాల్సింది ప్రజలు. వాళ్ళు ఇవ్వని దానికోసం పంతం పట్టడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చెయ్యడమే. ఏపీలో జగన్‌రెడ్డి, తెలంగాణలో కేసీఆర్ ఎమ్మెల్యేలుగా గెలిచి అసెంబ్లీకి వెళ్లకపోవడమంటే ప్రజా తీర్పును అవమానించడమే. అసెంబ్లీకి వెళ్లనివారు ఎమ్మెల్యేలుగా వుండటం మాకు అవసరమా? అంటున్నారు ప్రజలు. శాసనసభ్యులుగా, మాజీ ముఖ్యమంత్రులుగా తమ బాధ్యతలు నిర్వర్తించకుండా ఇటు కేసీఆర్, అటు జగన్‌రెడ్డి తప్పించుకొని పారిపోతూ సరికొత్త రికార్డులు నెలకొల్పుతున్నారు. నేను అంత- నేను ఇంత అని, పులివెందుల పులినంటూ డప్పుకొట్టించుకొన్న జగన్‌రెడ్డికి.. అసెంబ్లీకి వచ్చే నైతిక ధైర్యం కూడా లేదా? శాసనసభలో చంద్రబాబును ఎదుర్కొనే ధైర్యం లేదా? సభకు ముఖం చాటేయడం పిరికితనం కాదా? జగన్‌రెడ్డి- కేసీఆర్ ఇద్దరు నాయకులూ నియంతృత్వ పోకడలతో ఒకరితో ఒకరు పోటీపడి ప్రజలకు దూరమయ్యారు. 60 రోజులుపాటు అసెంబ్లీకి రాకపోతే సభ్యత్వం రద్దవుతుందని మొక్కుబడిగా అసెంబ్లీకివచ్చి సంతకం పెట్టి.. పది నిముషాల్లో వెనుతిరిగారు వైసీపీ ఎమ్మెల్యేలు, జగన్. తనకు నలభై శాతం ఓట్లు పడ్డాయని చెప్పుకొనే జగన్‌రెడ్డికివి, మరి వారి తరపున అసెంబ్లీలో మాట్లాడటానికి వెళ్లాల్సిన బాధ్యత లేదా? అటు కేసీఆర్-ఇటు జగన్‌రెడ్డి అసెంబ్లీకి వెళ్తే.. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల పాపాలు, జగన్‌రెడ్డి ఐదేళ్ల దుర్మార్గాలను అధికారపక్షాలు బయట పెడతాయని, సమాధానం చెప్పుకొనే ధైర్యంలేక గురుశిష్యులు ఇద్దరూ అసెంబ్లీకి ముఖం చాటేస్తున్నారని ప్రజలే అంటున్నారు.

2019 ఎన్నికల్లో ప్రజలు తనకు 23 సీట్లు మాత్రమే ఇచ్చినా, చంద్రబాబు కుంగిపోకుండా చిన్నతనంగా భావించకుండా బాధ్యతగా శాసనసభ సమావేశాలకు హాజరయ్యారు. అధికారంలో ఉన్న వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు అడుగడుగునా అవమానించినా భరించారు. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి కూడా ప్రతిపక్షస్థానంలో కూర్చోవడానికి నామోషీగా భావించలేదు. బాధ్యతగా భావించారు. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లు మాత్రమే ముఖ్యమంత్రిగా ఉన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్లపాటు చక్రవర్తిగా వ్యవహరించిన తాను ప్రతిపక్షంలో కూర్చోవడం ఏమిటని నామోషిగా భావిస్తున్నట్టు అర్థమవుతుంది. 23మంది శాసనసభ్యులు మాత్రమేవున్నా బాధ్యతగా చంద్రబాబు ప్రతిపక్ష నాయకుడి పాత్ర పోషించిన విషయం తెలిసి కూడా కేసీఆర్, జగన్మోహన్‌రెడ్డి గురుశిష్యులు శాసనసభకు హాజరు కాకపోవడం వింతగావుంది. సభ్యత్వం రద్దుకాకుండా బడ్జెట్ సమావేశాల మొదటిరోజు కేసీఆర్ అటెండెన్సు కోసం అసెంబ్లీకి వచ్చారు. శిష్యుడు జగన్‌రెడ్డి కూడా బడ్జెట్ సమావేశాల మొదటిరోజు అటెండెన్సు కోసం అసెంబ్లీకి వచ్చి మొక్కు తీర్చుకొన్నారు. ప్రజాగ్రహానికి గురై ప్రతిపక్షంలోకి నెట్టబడిన కేసీఆర్, జగన్ ఇప్పుడు ఇద్దరు నాయకులూ హాహాకారాలు చేస్తున్నారు. అధికారంలో వున్నప్పుడు అహంకారంతో వ్యవహరించిన ఇరువురూ.. ప్రజాస్వామ్యాన్ని గుర్తు చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు తాము ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామన్న వాస్తవాన్ని విస్మరించి నియంతలా వ్యవహరించిన వీరు, ఇదెక్కడి ప్రజాస్వామ్యమంటూ గతం మరచి గగ్గోలు పెడుతున్నారు. తాము శాశ్వతంగా అధికారంలో ఉంటామని నమ్మి విర్రవీగిన కేసీఆర్, జగన్‌రెడ్డి గురుశిష్యులు ఇప్పుడు అధికారం శాశ్వతం కాదంటున్నారు. ఈ ఇరువురు నాయకులూ రాజకీయ ప్రత్యర్థులను వ్యక్తిగత శత్రువులుగా వేటాడారు. ఇప్పుడు పోలీసులు అధికార పక్షానికి తొత్తులుగా మారారని సుద్దులు చెబుతున్నారు. తెలుగునాట ఎందరో ముఖ్యమంత్రులుగా పనిచేసారు. కానీ సొంత మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నది కేసీఆర్, జగన్‌రెడ్డి మాత్రమే. వారిరువురూ అధికారంలో ఉన్నప్పుడు వారి మీడియా వ్యవస్థలకు అంతా బ్రహ్మాండంగా కనబడింది. ఇప్పుడు ప్రతిపక్షంలో కూర్చోవాల్సి రావడంతో.. వారి మీడియా వ్యవస్థలకు అంతా విధ్వంసం, అధ్వాన్నంగా కనిపించడం వింతగా వుంది. రేవంత్ రెడ్డి- చంద్రబాబు పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నట్టు అబద్దాలతో పెద్దపెద్ద కథనాలు రాస్తున్నారు. చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వంవల్ల రాష్ట్రం అన్నిరంగాలలో అధోగతి పాలవుతోందని జగన్‌రెడ్డి గగ్గోలు పెడుతున్నారు. చంద్రబాబు పాలనలో దమనకాండ పెచ్చరిల్లుతోందని జగన్‌రెడ్డి గుండెలు బాదుకుంటున్నారు. తనకు ప్రతిపక్ష హోదా కావాలంటున్న ఆయన మరి కోల్పోయిన ప్రజాభిమానం పొందే ప్రయత్నం మాత్రం చేయరు. తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా ఇవ్వకపోతే శాసనసభకు హాజరుకానని, ప్రజలు ఇవ్వని హోదాకోసం హైకోర్టును ఆశ్రయించడం కూడా ఆయనకే చెల్లింది. జగన్‌రెడ్డి శాసనసభకు హాజరైనా, కాకపోయినా ప్రజలకు ఒరిగేదేమీ ఉండదు. హోదా ఇవ్వకపోతే శాసనసభకే రానని చెప్పడమే జగన్‌రెడ్డి ప్రత్యేకత. అధికారంలో ఉన్నప్పుడు జగన్ విధ్వంసాన్నే నమ్ముకున్నారు. ఇప్పుడు ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కూడా ఆ విధ్వంసాన్నే నమ్ముకొంటున్నారన్నది ప్రజల మాట.

ఫాంహౌస్ నుంచి అడుగు బయటపెట్టకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనైపోయిందని, ప్రజలు అప్పుడే విసిగిపోయారని, ప్రజలు తన పరిపాలన కోసం ఎదురు చూస్తున్నారని చెప్పుకొంటూ ఆత్మవంచన చేసుకుంటున్నారు కేసీఆర్. జగన్మోహన్‌రెడ్డి కూడా ఎన్నికల ఫలితాలు చూసి హిమాలయాలకు వెళ్లిపోదామనుకున్నానని వైరాగ్యం ప్రదర్శించిన ఆయన.. తర్వాత కొంత తేరుకొని జైలులో ఉన్న సహచర నేరస్థులను పరామర్శిస్తున్నారు. తాడేపల్లి ప్యాలెస్ నుండి కాలు బయట పెట్టకుండా చంద్రబాబు ప్రభుత్వంపై అన్ని వర్గాల్లో వ్యతిరేకత ఉందని, నా పరిపాలన కొరకు ప్రజలు ఎదురు చూస్తున్నారని గురుశిష్యులు ఇద్దరూ చెప్పుకొంటూ ఆత్మవంచన చేసుకుంటున్నారు. అట్లాగే ప్రజల్లో వచ్చిన వ్యతిరేకత వల్ల తాను ఓడిపోలేదని, మంచి చేసి కూడా ఓడిపోయానని ప్రజలను నిందిస్తున్నారు. ప్రజల్లో వ్యతిరేకత వల్ల తాను ఓడిపోలేదని చెప్పుకోవడం జగన్‌రెడ్డి మానసిక స్థితికి అద్దంపడుతోంది. మంచి చేసి కూడా మరీ ఓడిపోయామని ఆయన చెప్పుకొంటున్నారు. తన పాలన ఎలా సాగిందో, 60 శాతం పైగా ప్రజలు తనను వద్దని ఎందుకు అంతగా తిరస్కరించారో కూడా తెలుసుకొనే ప్రయత్నం చేయకుండా జగన్‌రెడ్డి అసంబద్ధ వాదన చేస్తున్నారు. జగన్‌కి కావాల్సింది అధికారం, ధనం. అధికారం కోసం ధనం, ధనం కోసం అధికారమన్న సూత్రాన్ని పాటిస్తున్నారు ఆయన. అందుకే శాసనసభకు హాజరై అనవసరంగా సమయం వృధా చేసుకోరు. ఆయన రాజకీయం లాభం, ధన లాభం లేకుండా ఏ పనీ చెయ్యరు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రశ్నించడానికే ప్రతిపక్షం ఉందన్న నాటి సిద్ధాంతాలపై జగన్‌కి నమ్మకం లేదు. తాడేపల్లి ప్యాలెస్‌లోనో, బెంగళూరు ప్యాలెస్‌లోనో సేద తీరుతూ అబద్దాల రచన చేస్తుంటారు. జగన్‌రెడ్డి ఎత్తుగడలు, అబద్ధాలు ఎన్నో రూపాల్లో ఉంటాయి. నిజంగా ప్రజా సమస్యలపట్ల బాధ్యత వుంటే ప్రతిపక్షహెూదాతో సంబంధం లేకుండానే సమావేశాలకు హాజరై ప్రజలపక్షాన నిలబడి పోరాటం చెయ్యడం జగన్ బాధ్యత. కానీ ఆ బాధ్యత నుంచి తప్పుకుని సమావేశాలు బహిష్కరించడమంటే అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేక, అధికార పక్షానికి సమాధానం చెప్పలేక పారిపోవడమే. ప్రజాసమస్యలను ప్రశ్నించడానికి అసెంబ్లీకి వెళ్లనప్పుడు ఎమ్మెల్యేలుగా వుండటానికి, జీతం, మరియు ఇతర అలవెన్సులు పొందడానికి అనర్హులు? ప్రజా తీర్పును, సభను గౌరవించే లక్షణం లేనప్పుడు శాసనసభ్యులుగా కొనసాగడం ఎందుకు? అసెంబ్లీకి హాజరై ప్రజల సమస్యలపై చర్చించి పరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడమే ఎమ్మెల్యేల పని. అంతే తప్ప రాజ్యాంగంలో ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా వేరే పనులు కేటాయించలేదు. ఏదేమైనా జనమివ్వని ప్రతిపక్ష హోదా కోసం తెగగింజుకొంటూ.. అసెంబ్లీ రానని మొండిపట్టు పట్టడం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చెయ్యడమే!

- నీరుకొండ ప్రసాద్

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కి సర్వం సిద్ధం



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఈనెల 27న (గురువారం) జరగనున్న నేపథ్యంలో డివిజన్‌లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. టెక్కలి డివిజన్‌లో తొమ్మిది పోలింగ్ కేంద్రాల్లో 1,053 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారన్నారు. వీటిలో పురుష ఓటర్లు 780 మంది, మహిళా ఓటర్లు 273 మంది ఉన్నారన్నారు. కొత్తూరు, పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం, ఎల్‌ఎన్‌పేట, సారవకోట, టెక్కలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండల కేంద్రాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కొత్తూరులో 103 మంది, పాతపట్నంలో 270 మంది, మెళియాపుట్టిలో 99 మంది, హిరమండలంలో 70 మంది, ఎల్‌ఎన్‌పేటలో 27 మంది, సారవకోటలో 66 మంది, టెక్కలిలో 254 మంది, సంతబొమ్మాళిలో 52 మంది, కోటబొమ్మాళిలో 112 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారన్నారు. ఎన్నికల సామగ్రిని బుధవారం సిబ్బందికి అందజేశారు. . ఒక్కో పోలింగ్ కేంద్రానికి పీవో, ఏపీవో స్థాయి ఉద్యోగులతో పాటు పోలీసులు, తహసీల్దార్, వీఆర్వో ఇలా 15 మంది చొప్పున విధుల్లో ఉంటారన్నారు. ఆయా మండలాల్లో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ సిబ్బందిని దించేందుకు, తిరిగి బ్యాలెట్ బాక్సులు తీసుకు వచ్చేందుకు మూడు రూట్లు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్ట్రాంగ్ రూమ్‌లో ఉంచి ఆ తరువాత భారీ భద్రత మధ్య విశాఖ పంపిస్తామన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరిగిందన్నారు. టెక్కలిలోని స్ట్రాంగ్‌రూం వద్ద సీసీ కెమెరాలు, భద్రత ఏర్పాటు చేశామన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గుమ్మడి సంధ్యారాణి



విజయనగరం (చైతన్యరథం): మెంటాడ జయతిలోని పురాతన భ్రమరాంబిక మల్లికార్జున ఆలయంలో రాష్ట్ర మంత్రులు శ్రీనివాసులు, స్త్రీ శిశు సంక్షేమం గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాచిపెంట శ్రీ పారమ్మతల్లి ఆలయాన్ని దర్శించుకున్నారు. పారమ్మ కొండ శివాలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న మంత్రి మౌనవ్రతం పాటించి శివార్చన నిర్వహించారు. విజయనగరం, బొబ్బిలి చీపురుపల్లి, గజపతినగరం, రాజాం ప్రాంతాల్లో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు శివలింగాలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి శివాలయాల్లో పూజలు చేశారు.

# ఫ్రీ చికెన్... ఎగబడిన మాంస ప్రియులు



నరసన్నపేట (చైతన్యరథం): కోళ్లకు బర్డ్‌ఫ్లూ వ్యాధిపై ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు నరసన్నపేటలోని మారుతీనగర్ జంక్షన్ వద్ద ఓ కంపెనీ ఆధ్వర్యంలో ఉచిత చికెన్ మేళా నిర్వహించారు. బర్డ్‌ఫ్లూపై ప్రజల్లో అపోహలను తొలగించేందుకు 200 కేజీల చికెన్‌తో పలు రకాలు వంటకాలు, అలాగే 2వేలు ఉడికించిన గుడ్లను ఉచితంగా పంపిణీ చేశారు. వీటి కోసం జనం ఎగబడ్డారు. అధిక సంఖ్యలో ప్రజలు రావడంతో నిర్వాహకులు వారిని కట్టడి చేయలేకపోయారు. ఈ క్రమంలో తోపులాట జరిగి టెంట్లు కూడా పడిపోయాయి. కాగా.. బర్డ్‌ఫ్లూ భయంతో చికెన్, గుడ్లు కొనేందుకు వెనుకంజ వేస్తున్న ప్రజలు.. మేళాకు మాత్రం పెద్ద ఎత్తున రావడం చర్చనీయాంశమైంది.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో పోలింగ్ ప్రక్రియ చాలా కీలకం

**●బూత్ ఏజెంట్లకు దశ దిశ నిర్దేశించిన ఎమ్మెల్యే గోరంట్ల...**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నేటి ఉదయం నుంచి జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోలింగ్ ప్రక్రియ చాలా కీలకమని రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి రవిరాం కిరణ్‌తో కలిసి గోరంట్ల కార్యాలయం నందు పోలింగ్ బూత్ ఏజెంట్లకు సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... పోలింగ్ సెంటర్ నందు ఓటు వేసేటప్పుడు బ్యాలెట్ పేపర్ నందు క్రమ సంఖ్యలో మొదటి అభ్యర్థి అయిన మన పేరాబత్తుల రాజశేఖర్ పేరు ప్రక్కన గల బాక్స్ నందు ఎన్నికల అధికారి ఏర్పాటు చేసిన పెన్ తో మాత్రమే ఒకటవ నెంబర్ వేయాలని పేర్కొన్నారు. అలాగే బ్యాలెట్ పేపర్ పై వేరే ఏ విధమైన గుర్తులు పెట్టడం రాయడం లాంటివి చేయకూడదని, ఈ విషయాన్ని ప్రతి ఒక్క ఓటరుకి తెలిసే విధంగా పోలింగ్ సెంటర్ బయట అవగాహన కల్పించాలని, ఏ ఒక్క ఓటు కూడా ఇన్వాలిడ్ అవ్వకూడదని తెలిపారు. బూత్ నందు పోలింగ్ ఏజెంట్లు పాటించవలసిన నియమాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్, కడియం మండల టీడీపీ అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, రొంపిచర్ల ఆంటోని, శీలం గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురంలో మెగా వైద్య శిబిరం



పార్వతీపురం (చైతన్యరథం): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పార్వతీపురం కాశీగా పేరుగాంచిన అడ్డాపుశీల సుప్రసిద్ధ శివాలయాన్ని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర బుధవారం సందర్శించారు. అనంతరం స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడకు హాజరైన భక్తులతో మాట్లాడి శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో మెలగాలని పరమశివుడ్ని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్యాసరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కోళ్ల లలిత



శృంగవరపుకోట (చైతన్యరథం): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి ఎస్.కోట మండలం సన్యాసిపాలెం గ్రామంలో గల సన్యాసరస్వామి వారి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు.
భక్తులు సౌకర్యార్థం చేసిన దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు తగిన సలహా సూచనలు చేశారు. దేవస్థానం కమిటీ వారికి సూచించి, అనంతరం పరమేశ్వరుడిని శివ నామస్మరంతో భక్తులందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో కలకాలం వాళ్ళ కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని భక్తులందరిపై శ్రీరామరక్ష, పరమేశ్వరుడు ఆశీస్సులు ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, లగుడు తిరుపతిరావు, కిట్టు, మహిళా నాయకురాలు బోనంగి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అయిదేళ్ల పాలనంతా అరాచకమే : ఎంపీ కలిశెట్టి



విజయనగరం : (చైతన్యరథం): గత అయిదేళ్ల వైసీపీ పాలనలో అరాచకం, విధ్వంసం తప్ప ఏమీ లేదని టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆరోపించారు. అందుకే ప్రజలు కూటమికి పట్టం కట్టారన్నారు.
శాసనసభ సమావేశాల్లో జగన్మోహన్‌రెడ్డి వ్యవహరించిన తీరును తప్పుబట్టారు. అశోక్ బంగ్లాలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. 11 సీట్లకే పరిమితమైనా అహంకారపూరిత ధోరణితో వ్యవహరిస్తుండడం వారి తీరుకు నిదర్శనమన్నారు. మళ్లీ అధికారంలోకి రావాలనే వారి కల నిజం కాదన్నారు. నాయకులు ఐవీపీ రాజు, కొండపల్లి భాస్కరనాయుడు, ఆల్తి బంగారుబాబు, బొద్దుల నర్సింగరావు, పిళ్లా విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు విజయనగరం సర్వం సిద్ధం

విజయనగరం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి స్థానానికి ఎన్నిక నిర్వహించేందుకు విజయనగరం జిల్లాలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా ఎన్నికల అధికారి డాక్టరేట్ బీఆర్ అంబేద్కర్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు ఎన్నికకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశారు. జిల్లాలో మొత్తం 5,223 మంది ఉపాధ్యాయులు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. జిల్లాలో మొత్తం 29 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. విజయనగరంలో ఓటర్ల సంఖ్య 2166 ఉండటంతో, వీరికోసం మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం 8 గంటలు నుంచి సాయంత్రం 4 గంటలు వరకు పోలింగ్ జరగనుంది. ఓటర్లు ప్రభుత్వం నిర్దేశించిన 11 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకువెళ్లాల్సి ఉంటుంది. ఓటు వేయాలని భావించిన వ్యక్తి... బ్యాలెట్ పేపర్‌పై ఉన్న గుర్తుపై వేసి ఓటు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది.

## నేడే పోలింగ్...

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం




ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం పోలింగ్ జరగనుంది. ఉమ్మడి గుంటూరు–కృష్ణా, తూర్పు–పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గాలతో పాటుగా.. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి నుంచి టీడీపీ తరుపున ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో ఏపీటీఎఫ్ అభ్యర్థికి టీడీపీ, జనసేన పార్టీలు మద్దతు ప్రకటించాయి. వైసీపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంది. గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు వరకూ పోలింగ్ జరగనుంది. మార్చి 3న కౌంటింగ్ నిర్వహిస్తారు. మార్చి 8వ తేదీ నాటికి మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఐదు జిల్లాల పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల కోసం 739 మంది అధికారులు, 148 అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు, 295 ఓపీవోలు,148 మంది మైక్రో అబ్జర్వర్లు, 123 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉమ్మడి గుంటూరు – కృష్ణా పట్టభద్రుల నియోజకవర్గం విషయానికి వస్తే.. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న కేఎస్ లక్ష్మణరావు.. పీడీఎఫ్ నుంచి మరోసారి పోటీ చేస్తున్నారు. ఇక కూటమి నుంచి టీడీపీ నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ బరిలో ఉన్నారు. బరిలో 25 మంది వరకూ అభ్యర్థులు ఉన్నప్పటికీ ప్రధానంగా పోటీ వీరిద్దరి మధ్యే ఉండే అవకాశం ఉంది. ఈ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,47,116గా ఉంది. ఉమ్మడి ఉభయగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ విషయానికి వస్తే ప్రస్తుతం ఇళ్ల వెంకటేశ్వరరావు ఎమ్మెల్సీగా ఉన్నారు. అయితే ఈసారి పోటీ ప్రధానంగా పీడీఎఫ్ అభ్యర్థి డీవీ రాఘవులు, ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం మధ్యన ఉండే అవకాశాలు ఉన్నాయి. ఈ పట్టభద్రుల నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,14,984గా ఉంది. ఇక ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల విషయానికి వస్తే ఏపీటీఎఫ్‌కు చెందిన పాకలపాటి రఘువర్మ ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారు. మరోసారి ఆయన బరిలో ఉన్నారు. గాదె శ్రీనివాసులునాయుడు (పీఆర్‌టీయూ), కోరెడ్ల విజయగౌరి (యూటీఎఫ్) నుంచి పోటీ చేస్తున్నారు. రఘువర్మకు టీడీపీ, జనసేన పార్టీలు మద్దతిస్తున్నాయి. ఈ నియోజకవర్గంలో మొత్తం 22,493 ఓట్లు ఉన్నాయి.

# ప్రజలందరిపై మహాశివుడి అనుగ్రహం సదా ఉండాలి

## మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రత్యేక పూజలు



మైలవరం (చైతన్యరథం): మహాశివరాత్రి పండగ పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలో శ్రీ కాశీ విశ్వేశ్వర విశాలాక్షి స్వామివార్ల దేవస్థానంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన కాశీ విశ్వేశ్వర విశాలాక్షి స్వామివార్లను దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నాను అని చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం సుభిక్షంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని స్వామివారిని వేడుకున్నానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రజలకు తామిచ్చిన హామీలన్నీ నెరవేర్చే విధంగా స్వామి వారు అనుగ్రహించాలని కోరుకున్నట్లు వెల్లడించారు.



మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండకి విచ్చేసిన భక్తులకి ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ స్వయంగా వాటర్ బాటిల్స్ అందజేశారు. ఆ పరమశివుని దర్శించుకోవటానికి వస్తున్న భక్తులకి నా వంతుగా వాటర్ బాటిల్స్ అందించటం చాలా సంతోషంగా ఉందని మన్నవ మోహన కృష్ణ అన్నారు.

# అమరావతిలో వేగంగా ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మాణం

**●ఆరు నెలల్లోనే 90 శాతం పనులు పూర్తి అయినట్ల వెల్లడించిన హెూం మంత్రి వంగలపూడి అనిత**



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. అమరావతికి కేంద్రం నుంచి సహకారం కూడా అందుతూ ఉండటంతో నిర్మాణ పనుల్లో వేగం పెరిగింది. అమరావతిలో వివిధ మౌలిక వసతుల నిర్మాణం కోసం ఇప్పటికే టెండర్లు కూడా ఆహ్వానించారు. త్వరలోనే వీటిని ఖరారు చేసి.. మార్చి 15 నుంచి పనులు ప్రారంభించనున్నారు. మరోవైపు అమరావతిలో మరో ప్రతిష్ఠాత్మక నిర్మాణం వేగంగా రూపుదిద్దుకుంటోంది. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఫోరెన్సిక్ ల్యాబ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని హెూంమంత్రి వంగలపూడి అనిత ఎక్స్ వేదికగా వెల్లడించారు. హెూంమంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం.. ఏపీ ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్ జి.పాలరాజు.. వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమరావతిలోని తుళ్లూరులో ఐదు ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ కార్యాలయం నిర్మాణ పనుల పురోగతిని హెూం మంత్రికి వివరించారు. ఆరు నెలల్లోనే ఫోరెన్సిక్ ల్యాబ్ పనులు 90 శాతం పూర్తయ్యాయని.. ప్రయోగశాల పనులూ చురుగ్గా జరుగుతున్నాయని వివరించారు. ఈ విషయాన్ని హెూం మంత్రి అనిత ఎక్స్ వేదికగా వెల్లడించారు. నేరస్థులను పట్టుకోవడంతో పాటుగా నేర నిరూపణలో శాస్త్రీయ ఆధారాల విశ్లేషణకు ఫోరెన్సిక్ ల్యాబ్ అనేది చాలా అవసరం. ఈ నేపథ్యంలోనే అమరావతిలో అంతర్జాతీయ స్థాయి ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మాణం ప్రారంభించారు. 2017 డిసెంబర్‌లో తుళ్లూరులో అప్పటి టీడీపీ ప్రభుత్వం హయాంలో దీనికి శంకుస్థాపన చేశారు. రూ.400 కోట్ల అంచనాతో ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించడంతో అమరావతి ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మాణం ఆగిపోయింది. 2024 ఎన్నికల్లో విజయం అనంతరం టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ పనులను మళ్లీ ప్రారంభించారు. మొత్తం మూడు బ్లాక్‌లలో ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మాణం జరుగుతోంది. ప్రస్తుతం బ్లాక్ 1 నిర్మాణం పూర్తి కావొచ్చింది. రెండో బ్లాక్‌కు సంబంధించిన పిల్లర్ల పనులు జరుగుతున్నాయి. ఈ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలో డీఎన్‌ఏ, నార్కోటిక్స్, బయోమెట్రిక్స్, సైబర్, బాలిస్టిక్స్, ఫోరెన్సిక్ అకౌంటింగ్‌కు సంబంధించిన ఎక్స్‌లెన్స్ కేంద్రాలు, ట్రైనింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

# కూటమి ప్రభుత్వంపై పవన్ వ్యాఖ్యలు అక్షరసత్యం : ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రజల మనసులో మాటే చెప్పారని, కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో ఉంటుందన్నది ఆయన కోరిక మాత్రమే కాదని, రాష్ట్రప్రజల అభీష్టం కూడా అదేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లు పరిశీలించి, అన్నదాన శిబిరాలు.. విద్యుత్ ప్రభలను ప్రారంభించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నాక మాజీమంత్రి మీడియాతో మాట్లాడారు. కోటప్పకొండ తిరునాళ్లకు తరలివచ్చే లక్షలాది భక్తులకోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, 2 నెలల ముందునుంచే అన్నిశాఖలు తిరునాళ్ల ఏర్పాట్లపై దృష్టి పెట్టాయని మాజీమంత్రి తెలిపారు. త్రికోటేశ్వరస్వామి అనుగ్రహం.. ఆశీస్సులకోసం భారీగా భక్తులు తరలిరావడం సంతోషంగా ఉందన్న ఆయన, విద్యుత్ ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాలు అన్నీ చూసుకొని అందరూ జాగ్రత్తగా ఇళ్లకు వెళ్లాలని సూచించారు. అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. జగన్, వైసీపీ గురించి చెప్పిన మాటలన్నీ అక్షరసత్యాలని, కూటమిప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో ఉంటుందన్న ఆయన వ్యాఖ్యలు కచ్చితంగా నిజమవుతాయని, రాష్ట్రప్రజల మనస్సుల్లో కూడా అదే ఉందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వైసీపీ ఎన్నికుట్రలు, కుతంత్రాలు చేసినా ప్రజలు కూటమిప్రభుత్వంపై ఉంచిన విశ్వాసం, నమ్మకాన్ని కోల్పోరని పుల్లారావు తెలిపారు. ప్రజలు మరోసారి జగన్ గారడీ చేష్టలను, మాయమాటలను నమ్మి, ఆయన దుర్మార్గపాలనకు బలికావడానికి సిద్ధంగా లేరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు.

# లయకారుడి కరుణా కటాక్ష వీక్షణాలు ప్రజలందరిపై వుండాలి : ఎంపి కేశినేని

నందిగామ (చైతన్యరథం): ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై వుండటంతో పాటు, రాష్ట్రం సుభిక్షంగా వుండే విధంగా శివపార్వతుల అనుగ్రహం వుండాలని కోరుకున్నట్లు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తన స్వగ్రామం ఐతవరంలోని వారి నివాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ఎంపి కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీతో కలిసి హాజరైయ్యారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్–శిరీష దంపతులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మాజీ హెూమ్ మంత్రి వసంత నాగేశ్వరరావును కలిశారు.



# కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే చదలవాడ



నరసరావుపేట (చైతన్యరథం): మహాశివరాత్రి కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా లక్షలాదిగా త్రికోటేశ్వరస్వామిని దర్శించుకొనేదుకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. తెల్లరుజాము నుండే నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు వైద్య క్యాంపు మంచినీటి సౌకర్యం మజ్జిగ పంపిణి బిస్కెట్ పంపిణీ అన్న ప్రసాదాలు అందించడం భక్తులతో ఆప్యాయంగా పలకరిస్తూ అన్ని తానై చూసుకుంటున్నారు. అదేవిదంగా టీమ్ చదలవాడ ఆధ్వర్యంలో పలుసేవ కార్యక్రమలు చేస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండకు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రభుత్వ ఛీఫ్‌విప్ వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, మక్కెన మల్లికార్జునరావు తదితరులు త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

చైతన్యరథం

# శంభో హరహర నమో నమో







## ❑ కిటకిటలాడిన శైవక్షేత్రాలు ❑ దేవదేవుని దర్శించుకున్న ఎమ్మెల్యేలు, ❑ అధికారులు, రాజకీయప్రముఖులు

### మనుబోలు సంగమంలో

మనుబోలు, (చైతన్యరథం):మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మనుబోలు నదీ సంగమ సమీపంలో శ్రీ కామాక్షి సమేత సంగమేశ్వర స్వామి ఆలయాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆది దేవతలకు ఘనంగా పూజలు నిర్వహించారు. మొదట సోమిరెడ్డికి అర్చకులు సంప్రదాయంగా స్వాగతం పలికి ఆలయ మర్యాదల ప్రకారం సత్కరించారు. సంగమేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భక్తులతో కలిసి పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్శంగా పరమేశ్వరుడిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, శ్రీ కామాక్షి సమేత సంగమేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని సోమిరెడ్డి ఆకాంక్షించారు.

### రామలింగేశ్వరుని సన్నిధిలో..



దుత్తలూరు: దుత్తలూరు మండలంలోని దుత్తలూరు గ్రామ సమీపంలో కొండపై వెలసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామిని శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బుధవారం దర్శనం చేసుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కంభం విజయరామిరెడ్డి, ఆలయ అర్చక బృందం పూర్ణాహుతితో ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో శ్రీరామలింగేశ్వర స్వామి క్యాలండర్లను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన త్రాగునీటి మోటార్, పైపుల కొళాయిలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని తెలిపారు. శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం సెంటిమెంట్‌గా భావిస్తున్నట్లు ఆయన అన్నారు. ఉదయగిరి నియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా చేయడమే తమ లక్ష్యం అన్నారు. పర్యాటక కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం కూడా ఉంటుందని తెలిపారు. శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటరత్నం, మాజీ జెడ్పీటీసీ సభ్యులు చిదర్ల మల్లికార్జున, వెంగళరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు ఉన్నారు.

### కొడవలూరులో ఎస్పీ చారి దంపతులు

కొడవలూరు : ఎస్పీ కృష్ణ కాంత్ చారి కుటుంబ సభ్యులతో కలిసి మహా శివుని దర్శనం కోసం విచ్చేశారు. వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ఆహ్వానం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. ఆలయ అర్చకులు ఎస్పీ చారి కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### శైవక్షేత్రాల్లో ఎమ్మెల్యే కందుల పూజలు



మార్కాపురం : తర్లుపాడు మండలంలోని కేతగుడిపి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కేదారేశ్వర స్వామిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం నృత్య రూపకాలను వీక్షించి వారిని అభినందించారు. గ్రామస్తులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేని సన్మానించారు. అనంతరం మార్కాపురం మండలంలో తిప్పాయపాలెం గ్రామంలో శ్రీ మునీశ్వర స్వామివారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఎడ్ల పందాలను ప్రారంభించి కార్యక్రమంలో పాల్గొని అందర్నీ ఉత్సాహపరిచారు.

### తలకోన సిద్దేశ్వరుని ఆలయంలో..

తలకోన: తలకోనలో మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉదయం జరిగిన అభిషేక పూజలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు, ఈవో, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్ణకుంభస్వాగతం పలికారు. అభిషేక పూజ అనంతరం సిద్దేశ్వర స్వామి దర్శించుకున్నారు. ఆలయ ఈవో, అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించి అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహాశివరాత్రి పర్వదిన పురస్కరించుకుని విశేషంగా వచ్చే భక్తులకు త్వరితగతిన దర్శనం వారికి తీర్థప్రసాదాలతో పాటుగా, త్రాగునీరు, అన్నప్రసాద వితరణలు చేపట్టాలని ఆదేశించారు.

### స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కలికిరి



తవణంపల్లి: మండల కేంద్రంలోని కాల బైరేశ్వర స్వామి మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారి దర్శనానికి విచ్చేసిన పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్. కలికిరి మురళీమోహన్‌కి, కాణిపాకం ఆలయ ఈవో పెంచల కిషోర్ కి తవణంపల్లి గ్రామ పెద్దలు, నాయకులు ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో, ఎమ్మెల్యే మురళీమోహన్, కాణిపాకం ఈవో పెంచల కిషోర్, భక్తి శ్రద్ధలతో, సాంప్రదాయబద్ధంగా స్వామివారికి సారె సమర్పించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి స్వామి వారిని వేడుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ఎమ్మెల్యేను ఆలయ మర్యాదలతో సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉదయం అంకురార్పణ, కలస ప్రతిష్ట, గణపతి హెూమం, లచ్చ బిల్వార్చన, శివకోటి భజనలు, భక్తులకు అన్నదానం, కలస పూజ, ఊరేగింపు, నందీశ్వరునికి అభిషేకం, మృత్యుంజయ హెూమం, లలిత సహస్రనామం, పూర్ణాహుతి హెూమం, శివమాల భక్తుల అగ్నిగుండ ప్రవేశం, శివమాల సమర్పణ, అకండ కర్పూర హారతి, మొదలగునవి స్వామివారికి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పండుగను పురస్కరించుకొని శివాలయంలో భక్తులతో కిక్కిరి సాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరగగా శివన్నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఆలయానికి పరిసర గ్రామాల నుండి విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం భక్తులు శివన్నామ స్మరణతో పలుకుతూ స్వామి వారికి కొబ్బరికాయలు కొట్టి, కర్పూర మంగళ హారతులు ఇచ్చి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి దిలీప్ కుమార్, వినాయకం, జగదీశ్వర్ నాయుడు, శరవణ, చంద్రమోహన్,టైలర్ మణి, గ్రామ పెద్దలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఘటిక సిద్ధేశ్వరునికి క్షీరాభిషేకం

సీతారాంపురం: ఉదయగిరి నియోజకవర్గంలోని సీతారాంపురం మండలం పోలం పల్లె సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలోని దేవరకొండ లోయలో సిద్దేశ్వర కోన అనే అందమైన ప్రకృతి ఒడిలో స్వయంభుగా వెలసిన శ్రీ ఇష్టకామేశ్వరి సమేత ఘటిక సిద్ధేశ్వర స్వామి ఆలయంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ శివునికి శివరాత్రిని పురస్కరించుకొని పాలాభిషేకం చేశారు. బుధవారం భక్తుల భక్తిశ్రద్ధల నడుమ, భక్తిశ్రద్ధలతో పురోహితుల మంత్రోచ్ఛాణల నడుమ అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు కర్పూర హారతులు అందజేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ విశిష్టత గురించి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఆగస్త్య మహర్షి తపస్సును మెచ్చి ఘటక సమయంలో ప్రత్యక్షమై మహా ముని చేతుల మీదుగా వివాహమాడిన దంపతులే శ్రీ ఇష్టకామేశ్వరి ఘటిక సిద్దేశ్వర స్వామిగా పిలవబడుతున్నారని చెప్పారు. సిద్ధులు తపస్సు చేసిన ప్రాంతం కావడం వల్ల సిద్దేశ్వరం అని పేరు వచ్చింది అని తెలిపారు.

## సీఎం చంద్రబాబు పర్యటనకు భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం

### - పరిశీలించిన జిల్లా కలెక్టర్, జీడి నెల్లూరు ఎమ్మెల్యే



జీడీ నెల్లూరు, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా పర్యటనకు భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా జరుగుతున్నాయి. జీడి నెల్లూరు మండలంలో పెన్షన్లు పంపిణీ నేపథ్యంలో బుధవారం జీడి నెల్లూరులో ముందస్తు ఏర్పాట్లను కలెక్టర్ సుమిత్ కుమార్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వీఎం థామస్ పరిశీలించారు. జీడి నెల్లూరు మండలంలో రామానాయుడు పల్లిలో ముఖ్యమంత్రి పర్యటనలో ఏర్పాటు చేస్తున్న స్టాల్స్, ప్రజావేదిక వద్ద జరుగుతున్న పనులతో పాటు హెలిపాడ్ వద్ద బ్యారికేడింగ్, మిగిలిన ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. పెన్షన్ పంపిణీతో పాటు సంబంధిత శాఖల ద్వారా పంపిణీ చేసే అంశాలపై చర్చించి అందుకు ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెలిపాడ్ నుండి హరిజన వాడలో లబ్ధిదారుల ఇంటి వద్ద పెన్షన్ పంపిణీకి ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను, స్టాల్స్, ప్రజా వేదిక వద్ద చేస్తున్న పనులు తదితర అంశాలపై కలెక్టర్, ఎమ్మెల్యే చర్చించారు.

# శివ శివ శంకరా భక్తవశంకర



## రథం లాగిన పరిటాల శ్రీరామ్

ధర్మవరం, (చైతన్యరథం): మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ శివపార్వతుల రథాన్ని లాగారు. ధర్మవరంలోని శివానగర్‌లో వెలిసిన అత్యంత పురాతన శివాలయం బుచ్చునాగంపల్లి కాశీవిశ్వనాథస్వామి దేవస్థానంలో శివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం ఆలయానికి వచ్చిన శ్రీరామ్‌కు ఆలయ నిర్వాహకులు, పండితులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ జరుగుతున్న స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించారు. ఆ తర్వాత స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్నారు. శివపార్వతులు కొలువుదీరిన రథాన్ని లాగారు. హర హర మహాదేవ శంభో అంటూ శివనామస్మరణతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ శివరాత్రి వేళ స్వామి వారి రథాన్ని లాగే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆ పరమశివుని ఆశీస్సులు ధర్మవరం ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా చేనేత రంగానికి పూర్వ వైభవం రావాలని ఆయన కోరుకున్నారు.

### మదనపల్లిలో...

మదనపల్లి: పట్టణం దేవలం వీధి నందు వెలసిన సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న మదనపల్లి ఎమ్మెల్యే ఎం షాజహాన్ భాషా ఈ కార్యక్రమంలో మదనపల్లి మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ తులసి రామకృష్ణ రాజంపేట పార్లమెంట్ కార్యాలయ



కార్యదర్శి పూల మురళి, మంజునాథ్ ,టైలర్ నాగరాజ, ఇడ్లీ రాజు, పెంచుపాడు స్వామి, చిన్న మహేష్ ,మైనార్టీ నాయకులు మస్తాన్ బొమ్మిశెట్టి పురుషోత్తం, జెసిబి వేణు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### బ్రహ్మేశ్వరుని సన్నిధిలో....

పుల్లంపేట, (చైతన్యరథం): మండలం రెడ్డిపల్లి పంచాయతీ దిగువ రెడ్డి పల్లి గుట్ట మీద వెలసిన శివాలయ బ్రహ్మేశ్వరుని మహాశివరాత్రి సందర్భంగా దర్శించుకున్న ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ కుడా చైర్మన్, రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పుల్లంపేట మండలం రెడ్డి పల్లి పంచాయతీ దిగువ రెడ్డిపల్లి గుట్ట మీద వెలసిన శివాలయం బ్రహ్మం ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయానికి విచ్చేసిన అరవ శ్రీధర్‌కి ముక్కా వరలక్ష్మికి మేళ తాళాలతో, పూర్ణకుంభంతో అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వరలక్ష్మిని శాలువాతో సత్కరించి వేద పండితుల ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## శివపార్వతులకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం : గత ఐదేళ్లలో ఆలయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శించారు. నగరంలోని మొదటి రోడ్డు శివాలయంలో జరిగిన శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్వామి వారికి శాస్త్రోక్తంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు అధికారులు, పండితులు ఆలయ మర్యాదలతో, వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులను పలకరించారు. ఆలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత పది రోజులుగా ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. ఎంతమంది భక్తులు వచ్చినా ఆలయ అధికారులు,



నిర్వహకులు వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారన్నారు. స్వామి వారు ఒక్కో రోజు ఒక్కో రూపంలో భక్తులకు దర్శనమిచ్చారన్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లలో ఎప్పుడూ ఆలయాల్లో జరిగే ఉత్సవాలకు ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి సహకారం ఉండేది కాదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఆలయాలకు తగిన ప్రాధాన్యమిస్తున్నామన్నారు. దేవాదాయ శాఖ తరపున అన్ని విధాలుగా సహకారం అందుతోందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గం ప్రజలతోపాటు రాష్ట్ర ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

### పరమనేరులో ఎమ్మెల్యే అమనాథ్‌రెడ్డి



పలమనేరు : పలమనేరు నియోజకవర్గంలో శివరాత్రి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పండుగను పురస్కరించుకొని శివాలయాలన్నీ భక్తులతో కిక్కిరిశాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరగగా శివన్నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఆలయాల వద్ద పలువురు దాతలు విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం, తీర్థ ప్రసాదాలను పంపిణి చేశారు. పెద్దపంజాణి మండలం రాయలపేట పంచాయతీ చెన్నారెడ్డి పల్లి గ్రామంలోని శివాలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీసమేతంగా పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ బలోపేతానికి మరింత కృషి చేయాలి

### మంత్రి మండిపల్లి పిలుపు

గాలివీడు, (చైతన్యరథం): గాలివీడు మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు కార్యకర్తలు మరింత కృషి చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గాలివీడు మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గాలివీడు మండలం అంటే తమకెంతో అభిమానమని గాలివీడు మండలాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు. మండలంలోని యువతీ, యువకులు ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు పొంది తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా శాశ్వత గుర్తింపు పొందాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మండలంలోని పలువురు ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.





## మీ జీతాలు నేనిస్తా

### రామిరెడ్డి పథకం కార్మికులకు ఎమ్మెల్యే అమిలినేని హామీ

కళ్యాణదుర్గం, (చైతన్యరథం): రామిరెడ్డి పథకం కార్మికులు జీతాలు ఐదు నెలలుగా రాకపోవడంతో సమ్మె బాట పట్టారు. ఈనెల 18న కళ్యాణదుర్గం పంప్ హౌస్ వద్ద సమ్మె చేస్తున్న కార్మికులను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కలిసి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. అక్కడే ఉన్న అధికారులు, గుత్తేదారులతో మాట్లాడారు. మార్చి 3న జీతాలు రాకపోతే తాను సొంతంగా ఇస్తానని హామీ ఇచ్చారు. మంగళవారం రాత్రి గుత్తేదారులు స్పందించి ప్రస్తుతానికి రెండు నెలల జీతాలు కార్మికుల ఖాతాల్లో వేశారు. ఫేస్-4 పథకంలో పని చేస్తున్న కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల పరిధిలోని 200 మందికి జీతాలు వారి ఖాతాల్లో జమైనట్లు కార్మికులు తెలిపారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చొరవతో తమకు జీతాలు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు.



## మాడవీధుల్లో విహరించిన పరమేశ్వరుడు

### ఊరేగింపు సేవలో పాల్గొన్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల

శ్రీకాళహస్తి, (చైతన్యరథం): మహాశివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరుడు మాడవీధుల్లో సతీమేతంగా ఊరేగారు. ఊరేగింపులో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు ఆయన సతీసమేతంగా స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన సినీ ప్రముఖులు ప్రజాప్రతినిధులకు స్వాగతం పలికారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు సాదరంగా స్వాగతం పలికారు.



## మరోసారి రష్యా టూర్‌కు మోదీ



ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి రష్యాలో పర్యటించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అక్కడ జరగనున్న 'గ్రేట్ పేట్రియాటిక్ వార్ 80వ వార్షికోత్సవ పరేడ్‌లో ఆయన పాల్గొనే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఈ విషయాన్ని అక్కడి వార్తా సంస్థ టాస్ వెల్లడించింది. టాస్ ప్రకారం.. మే 9న మాస్కోలోని రెడ్ స్క్వేర్ వద్ద 'గ్రేట్ పేట్రియాటిక్ వార్' 80వ వార్షికోత్సవం జరగనుంది. కార్యక్రమానికి మోదీ హాజరయ్యే అవకాశాలున్నాయి. భారత సైనికదళం సైతం కవాతు నిర్వహించనున్నట్లు సమాచారం. అయితే, దీనిపై విదేశాంగ శాఖ ఏ ప్రకటన చేయలేదు. ఇక, ఈ పరేడ్‌కు వివిధ దేశాల అధినేతలను ఆహ్వానిస్తున్నట్లు క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. ఇదిలాఉండగా.. గతేడాది అక్టోబరులో మోదీ రష్యాలో పర్యటించారు. కజన్ వేదికగా జరిగిన 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఆ దేశాధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ సహా పలువురు దేశాధినేతలతో మోదీ చర్చలు జరిపారు. బ్రిక్స్ సదస్సులో ప్రసంగించిన మోదీ.. దౌత్యం, చర్చలకు భారత్ మద్దతిస్తుందని, యుద్ధానికి కాదని పునరుద్ఘాటించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియాలో కల్లోల పరిస్థితులు, ఆర్థిక అస్థిరత, వాతావరణ మార్పులు, ఉగ్రవాదంవంటి పలు సమస్యలపై ఆందోళన వ్యక్తంచేశారు. మరోవైపు.. రష్యా- ఉక్రెయిన్ల మధ్య యుద్ధం మొదలై మూడేళ్లు పూర్తయ్యింది. ఈనేపథ్యంలో ఇరుదేశాల మధ్య శాంతి నెలకొల్పేందుకు అమెరికాతో సహా పలు దేశాలు కృషి చేస్తున్నాయి. ఈక్రమంలో మోదీ మాస్కోలో పర్యటనకు వెళ్లడం గమనార్హం.

## భారత్‌తో బంధం బానేవుంది..: షు ఫిహాంగ్



కజాన్‌లో గతేడాది భారత ప్రధాని మోదీ.. చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య భేటీ జరిగిన తర్వాతే ఇరు దేశాల సంబంధాలు కొంత మెరుగయ్యాయి. ఈ విషయాన్ని చైనా దౌత్యవేత్త షు ఫిహాంగ్ ధ్రువీకరించారు. వాస్తవానికి ఇరు దేశాధినేతల భేటీ తర్వాత భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బీజింగ్‌లో పర్యటనతో ఇరు దేశాలు పలు అంశాలపై అవగాహనకు వచ్చేందుకు ఉపయోగపడిందన్నారు. తాజాగా విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, చైనా మంత్రి వాంగ్యీ మధ్య భేటీ అనంతరం ఫిహాంగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. జీ20 సహా ఇతర కీలక వేదికలపై ఇరు దేశాలు పరస్పరం సహకరించుకోవాలని పేర్కొన్నారు. "అధ్యక్షుడు జిన్‌పింగ్, ప్రధాని మోదీ కజాన్‌లో భేటీ తర్వాత నుంచి ఇరు పక్షాలు చర్చల్లో అంగీకారానికి వచ్చిన అంశాలను బలంగా అమలు చేస్తున్నాయి. వివిధస్థాయిల్లో సంప్రదింపులు జరుగుతున్నాయి. చాలా అంశాల్లో సమష్టిగా అవగాహనకు వచ్చాం" అని 3వ ఇండో-చైనా యూత్ డైలాగ్ వద్ద ఫిహాంగ్ ఓ ఆంగ్ల వార్తా పత్రిక వద్ద వ్యాఖ్యానించారు.

మోదీ, జిన్‌పింగ్ 2024 బ్రిక్స్ సదస్సు సందర్భంగా కొద్దిసేపు భేటీ అయ్యారు. ఇరు దేశాలు తూర్పు లద్దాఖ్‌లో ఉద్రిక్తతలు చల్లార్చుకొని బలగాలను వెనక్కి రప్పించాలని నిర్ణయించారు. తాజాగా జైశంకర్, వాంగ్ భేటీలో కూడా పరస్పర విశ్వాసం పెంపొందించుకొనే చర్యలు చేపట్టాలని, సంయుక్తంగా సరిహద్దుల్లో శాంతిని కాపాడాలని నిర్ణయించారు.

మరోవైపు, ఈ ఏడాది చివర్లో చైనా షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) చైనా ఆతిథ్యం ఇవ్వనుంది. దీనిలో ప్రధాని మోదీ పాల్గొంటారని ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే యూరేషియన్ బ్లాక్‌లో భారత్ పాత్రను ఫిహాంగ్ ప్రశంసించారు. న్యూఢిల్లీతో కలిసి పనిచేయడానికి బీజింగ్ సిద్ధంగా ఉందన్నారు.

## 'కుంభమేళాకు వెళ్లని ఆ నేతలను బహిష్కరించాలి'



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రేలపై కేంద్రమంత్రి రాందాస్ ఆఠవలే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ, ఉద్ధవ్ ఠాక్రే మహాకుంభమేళాను సందర్శించకుండా హిందూ సమాజాన్ని అవమానపరిచారన్నారు. అందుకుగాను హిందూ ఓటర్లు వారిని బహిష్కరించాలని.. ఎన్నికల్లో వారి పార్టీలకు ఓట్లు వేయొద్దని అన్నారు. తరచూ సమావేశాల్లో హిందుత్వం గురించి మాట్లాడే ఠాక్రే ఈవిధంగా ప్రవర్తించడం సరైన చర్య కాదని మండిపడ్డారు. ఈ విషయంలో వారు కనీసం ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాల్సిందని వ్యాఖ్యా నించారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో హిందూ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి, ఉద్ధవ్ ఠాక్రేకు తగిన గుణపాఠం చెప్పినా వారి తీరులో ఎటువంటి మార్పు లేదని దుయ్యబట్టారు. జనవరి 13న ప్రయాగ్ రాజ్‌లో మొదలైన మహా కుంభమేళా నేటితో ముగియనుంది.ఈ ఆధ్యాత్మిక వేడుక లో కోట్లాదిమంది భక్తులతోపాటు పలువురు రాజకీయ నేతలు, వ్యాపార, సినీ ప్రముఖులు పెద్దఎత్తున పాల్గొని పుణ్య స్నానాలు ఆచరించారు.

## 'వెజ్' వేస్ట్‌ను అలావాడొచ్చా..!?



మిగిలిపోయిన ఆహార వ్యర్థాలను చెత్తబుట్టలో పడేస్తుంటాం. ముఖ్యంగా పండ్లు, కొన్ని కూరగాయలు తినగా మిగిలిన పీచు, తొక్కలువంటి వ్యర్థాలవల్ల చాలా లాభాలున్నాయట. హానికరం కాని బ్యాక్టీరియాతో కూడిన వ్యర్థాలను కాంక్రీటులో కలపడం ద్వారా నిర్మాణాలు మరింత దృఢంగా ఉంటాయని ఐఐటీ ఇండోర్ పరిశోధనలో వెల్లడైంది. అంతేకాకుండా, దీనివల్ల కర్బన ఉద్గారాలు తగ్గుతాయని పరిశోధన బృందం తెలిపింది. పండ్ల వ్యర్థాలు కుళ్లిపోయినప్పుడు దానినుంచి కార్బన్ డై ఆక్సైడ్ విడుదలవుతుంది. అయితే.. హానికర బ్యాక్టీరియాలేని వ్యర్థాలను కాంక్రీటులో కలిపినప్పుడు దానిలోని కాల్షియం అయాన్లతో కార్బన్ డై ఆక్సైడ్ చర్య జరుపుతుంది. ఫలితంగా కార్బోనేట్ స్ఫటికాలు ఏర్పడతాయి. అవి కాంక్రీట్లో ఉన్న రంధ్రాలు, పగుళ్లల్లో చేరుతాయి. దీంతో నిర్మాణం మరింత బలంగా మారుతుందని ప్రొఫెసర్ సందీప్ చౌదరి పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. "కాలీఫ్లవర్ కాడలు, బంగాళదుంప తొక్కలు, మెంతికూర కాడలు, నారింజ తొక్కలు, కుళ్లిన బొప్పాయి గుజ్జు వంటి వ్యర్థాలతో హానికరంకాని బ్యాక్టీరియాను కాంక్రీటులో కలిపి పరిశీలించాం. రంధ్రాలు పూడ్చిన అనంతరం బ్యాక్టీరియా పెరగడం ఆగిపోతుంది. తర్వాత నిర్మాణానికి ఎలాంటి హాని ఉండదు. అయితే.. తేమ తక్కువగా ఉన్న వ్యర్థాలను పొడి చేసి తగినంత నీరు కలిపి కాంక్రీటును సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ రసాయన వాడకాలను తగ్గించి నాణ్యమైన నిర్మాణానికి తోడ్పడుతుంది" అని ఆయన వివరించారు.

## తమిళంలో మాట్లాడలేకపోతున్నా.. సారీ: షా




జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు- కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళనాడులోని కోయంబత్తూర్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే అతి ప్రాచీన భాష తమిళం అని పేర్కొన్నారు. అటువంటి గొప్ప భాషలో మాట్లాడలేకపోతున్నందుకు తనను క్షమించాలని ఆయన అక్కడి ప్రజలను కోరారు.

అధికార డీఎంకే ప్రభుత్వంపై ఈ సందర్భంగా విరుచుకుపడ్డారు. 2026 ఎన్నికల్లో దేశ వ్యతిరేక పార్టీ అయిన డీఎంకే ఓటమి పాలవుతుందని.. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. 2024 భాజపాకు చారిత్రాత్మక ఏడాదిగా నిలిచిందని షా అన్నారు. అదే ఏడాది నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానిగా ఎన్నికయ్యారని.. చాలా ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మహారాష్ట్ర, హరియాణా, ఢిల్లీ ప్రజలు భాజపాపై విశ్వాసంతో తమకు అధికారం కట్టబెట్టారని అన్నారు. కుటుంబ రాజకీయాలను, అవినీతిని అంతం చేస్తూ.. 2026లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీష్, ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం పేర్కొంది. అయితే తాము ద్విభాషా సూత్రానికే కట్టుబడి ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డీఎంకే ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఇదే విషయంపై తమిళనాడు సీఎం స్టాలిన్ స్పందిస్తూ.. 'తమిళ భాషకు, ప్రజలకు, రాష్ట్రానికి నష్టం కలిగించే చర్యలను అనుమతించేది లేదు' అని స్పష్టం చేశారు. దీనిపై తమిళనాడు నేతలకు, కేంద్రానికి మధ్య వాగ్యుద్ధం కొనసాగుతోన్న వేళ తమిళ భాషను కీర్తిస్తూ అమిత్ షా ప్రసంగించడం గమనార్హం.

## 20 రోజులకే ఉద్యోగం ఊస్టింగ్!



ఉద్యోగ జీవితంలో ఎదురయ్యే సమస్యలు.. ఆఫీసులో సవాళ్లు.. గత అనుభవాలు.. ఇలా అన్నింటినీ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తుంటారు నేటితరం యువత. తాము ఎదుర్కొన్న సంఘటనలు పంచుకొంటూ ఇతరులకు సూచనలు చేస్తూ.. వారి సలహాలనూ తీసుకుంటుంటారు. తాజాగా ఒకరు చేసిన అలాంటిపోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఉద్యోగంలో చేరిన 20 రోజులకే తనను తొలగించారంటూ ఓ వ్యక్తి చేసిన పోస్ట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. గుర్‌గ్రామ్‌కు చెందిన స్టార్టప్ సంస్థలో ఉద్యోగంలో చేరిన ఓ వ్యక్తి తనకు ఎదురైన అనుభవాన్ని రెడిట్ వేదికగా పంచుకున్నారు. "ఉద్యోగంలో చేరిన మూడో రోజే నాపై నిందలు వేశారు. నేను వినయంతో లేనని, నా వైఖరితో సమస్య ఉందని ఇలా ఉంటే కలిసి పనిచేయలేమన్నారు. నేను వారితో సఖ్యతతో మెలుగుతూ.. బాగా పనిచేస్తున్నప్పటికీ ఎందుకలా అన్నారో అప్పటికీ అర్థం కాలేదు. నాతోపాటు కొత్తగా జాబ్‌లో జాయిన్ అయిన ఇద్దరితో కలిసి టీ బ్రేక్ కోసం వెళ్లడం వారికి నచ్చలేదు. 'గుంపులుగా వెళ్లొద్దు' అని చెప్పేవారు.

పని పూర్తవ్వగానే సరిగ్గా 7 గంటలకు ఇంటికి వెళ్తుంటే, కొన్ని రోజులకు అదీ వాళ్లకు సమస్యగా మారింది. 20వ రోజు వచ్చే సరికి డెస్క్ పనిచేయొద్దు. డైరెక్టర్ క్యాబిన్లో పనిచేయాలి' అన్నారు. దానికీ అంగీకరించాను. అదే రోజు సాయంత్రం 7 గంటలు కాగానే నా సహోద్యోగులు ఎవరైనా ఉన్నారా? అంటూ క్యాబిన్ బయట ఓ కన్నేశాను. అంతే డైరెక్టర్‌కు చాలా కోపం వచ్చేసింది. నేను ఇక్కడ మాట్లాడుతుంటే బయట ఎందుకు చూస్తున్నారు' అంటూ గట్టిగా అరిచారు. వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలని హెచ్‌ఆర్‌ను ఆదేశించారు" అంటూ ఓ సుదీర్ఘ పోస్ట్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌పై కొందరు నెటిజన్లు స్పందిస్తూ 'మీరు అక్కడ నుంచి బయటపడటమే మంచిది' అని ఓ వ్యక్తి కామెంట్ పెట్టాడు. 'ఈ విషయాన్ని పట్టించుకోకండి. కొత్త ఉద్యోగం కోసం ప్రయత్నించండి' అని మరో వ్యక్తి కామెంట్ చేశాడు.

## అది చిన్న పిల్లల కొట్లాట: విజయ్



కొంతకాలంగా తమిళనాడు అధికార పార్టీ డీఎంకే.. కేంద్ర ప్రభుత్వాల మధ్య హిందీ భాష విషయంలో వివాదం కొనసాగుతోంది. దీనిపై తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ తాజాగా స్పందించారు. అది చిన్నపిల్లల కొట్లాటలా ఉందంటూ ఎద్దేవా చేశారు. టీవీకే తొలి వార్షికోత్సవంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డీఎంకే, భాజపాలపై విజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "నూతన విద్యావిధానం, త్రిభాష సూత్రం అమలుపై ఆ రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. దీన్ని రంగస్థలంగా మార్చారు. డీఎంకే, భాజపా రెండూ పెద్ద పార్టీలైనా సామాజిక మాధ్యమాల్లో హ్యాష్‌ట్యాగ్ గేమ్స్ ఆడుకుంటున్నాయి. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. వారి వివాదం చిన్నపిల్లల కొట్లాటలా ఉంది" అని ఎద్దేవా చేశారు. డీఎంకే వ్యతిరేకిస్తున్న త్రిభాషా విధానాన్ని విజయ్ కూడా వ్యతిరేకించారు. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు..

త్రిభాష సూత్రం అమలును అంగీకరించకపోతే.. రాష్ట్రానికి రావాల్సిన రూ.2,400 కోట్ల నిధులను నిలిపివేస్తామంటూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బెదిరింపులకు పాల్పడినట్లు వచ్చిన వార్తలపై విజయ్ స్పందించారు. కేంద్రం తీరును తప్పుపట్టారు. భాజపా, డీఎంకే నిజాయతీలేని పార్టీలని దుయ్యబట్టారు. వారిని అధికారం నుంచి దించేయడమే మేలని.. 'గెట్ ఔట్ హ్యాష్ ట్యాగ్ పెట్టి వారిని సాగనంపడమే లక్ష్యంగా కలసికట్టుగా కృషి చేద్దామంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రత్యేక సలహాదారుడిగా పీకే..

ఇదిలాఉండగా.. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. విజయ్ పార్టీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో మంతనాలు జరపడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. టీవీకేకు పీకే ప్రత్యేక సలహాదారుగా ఉండనున్నారంటూ జోరుగా ప్రచారం జరిగింది. తాజాగా విజయ్ పార్టీ కార్యక్రమానికి తాజాగా ప్రశాంత్ కిషోర్ హాజరయ్యారు. ఆయనతో కలిసి విజయ్ వేదికను పంచుకొని.. ప్రజలకు అభివాదం చేశారు. దీంతో పీకే టీవీకే ప్రత్యేక సలహాదారుడిగా ఉండడం ఖాయమైంది.

# సంపన్న వలసదారులకు ట్రంప్ 'గోల్డ్ కార్డ్' ఆఫర్




వాషింగ్టన్: వలసల విషయంలో దూకుడు నిర్ణయాలు తీసుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక ప్రకటన చేశారు. పెట్టుబడిదారుల కోసం 35 ఏళ్లుగా అమల్లో ఉన్న వీసా పాలసీని మార్చే యోచనలో ఉన్నట్లు వెల్లడించా రు. దాని స్థానంలో గోల్డ్ కార్డ్ వీసాలను తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ వీసాలతో పెట్టుబడిదారులు అమెరికా పౌరసత్వం పొందేందుకు మార్గం సుగమం అవుతుందని అధ్యక్షుడు పేర్కొన్నారు. అగ్రరాజ్యంలో 5 మిలియన్ డాలర్లు వెచ్చించగలిగే వారికి ఈ గోల్డ్ కార్డ్‌లను మంజూరుచేయనున్నట్లు ప్రకటించారు. అయితే, దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా బయటకు రాలేదు. "ఈ వీసాను పొందే వ్యక్తులు అమెరికాలో మరింత ధనవంతులవుతారు. విజయాలు సాధిస్తారు. వాళ్ల ప్రభుత్వానికి పన్నులు చెల్లి స్తారు. ఎంతోమందికి ఉపాధి కూడా కల్పిస్తారు. ఇది చాలా విజయవంతం అవుతుందని మేం భావిస్తున్నాం" అని ట్రంప్ ఓవల్ ఆఫీస్‌లో మీడియాకు వెల్లడించారు. దీనిపై వాణిజ్య మంత్రి హొవర్డ్ లట్నిక్ మాట్లాడుతూ.. "మరో రెండు వారాల్లో ఈబీ-5 వీసాలను 'ట్రంప్ గోల్డ్ కార్డ్'లతో భర్తీ చేయనున్నాం. ఇది కూడా ఒకరకంగా శాశ్వత నివాస హోదా కల్పించే గ్రీన్ కార్డ్ లాంటిదే. ఈబీ-5 ప్రోగ్రామ్ వల్ల జరుగుతున్న మోసాలు, ఇతర అక్రమాలను అరికట్టేందుకు వీటిని తీసుకొస్తున్నాం. చట్టబద్ధ ఇన్వెస్టర్లకు పౌరసత్వం, శాశ్వత నివాసం కల్పించేందుకు ఇది ఉపయోగపడుతుంది" అని పేర్కొన్నారు. ఈబీ-5 వీసా విధానాన్ని 1990లో అమెరికా కాంగ్రెస్ ఆమోదించింది. హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం గణాంకాల ప్రకారం 2021 సెప్టెంబరు నుంచి 2022 సెప్టెంబరు 30వ తేదీ వరకు దాదాపు 8 వేల మంది ఈ ఇన్వెస్టర్ వీసాలను పొందారు. అయితే, ఈ వీసా విధానంతో మోసాలు జరుగుతున్నాయని, కొందరు అక్రమంగా నిధులు పొందుతున్నారని నాలుగేళ్ల క్రితం ఓ అధ్యయనంలో తేలింది. కాగా.. ఈ తరహా 'గోల్డెన్ వీసాలు' ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 100 కంటే ఎక్కువ దేశాలు జారీ చేస్తున్నాయి. యూకే, స్పెయిన్, గ్రీస్, మాల్టా, ఆస్ట్రేలియా, కెనడా, ఇటలీ వంటి దేశాలు పెట్టుబడులను ఆకర్షించేందుకు సంపన్నులకు ఈ వీసాలు ఇస్తున్నాయి. ఇప్పుడు ట్రంప్ కూడా ఇదే నిర్ణయం తీసుకున్నారు. అయితే, ప్రస్తుతం ఈబీ-5 వీసాల జారీపై ఏడాదికి కొంత పరిమితి ఉండగా.. 'గోల్డ్ కార్డ్'పై అలాంటిదేమీ ఉండదని అధ్య క్షుడు తెలిపారు. ద్రవ్యలోటును తగ్గించుకునేందుకు తమ ప్రభుత్వం కోటి గోల్డ్ కార్డ్ లను ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

# ఇజ్రాయెల్-హమాస్ మధ్య కుదిరిన సయోధ్య

*వారాంతంలో మరికొందరి విడుదల*



ఇంటర్నెట్ డెస్క్: ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య మరో కీలక ఒప్పందం కుదిరింది. తమ చెరలోని ఇజ్రాయెల్ దేశీయుల మృతదేహాలను అప్పగించేందుకు హమాస్.. వం దల మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసేందుకు టెలిఅవీవ్‌లు అంగీకరించాయని ఇరువర్గాల అధికారులు తెలిపారు. దీంతో కాల్పుల విరమణ ఒప్పందం మరికొన్ని రోజు లు చెక్కుచెదరకుండా ఉందని వెల్లడించారు. తమ బందీలను విడుదల చేసేటప్పుడు హమాస్ వారితో క్రూరంగా ప్రవర్తించిందని ఇజ్రాయెల్ ఆరోపణలు చేసిన సంగతి తెలి సిందే. ఈ క్రమంలో ప్రతిగా విడుదల చేయాల్సిన 600 మందికి పైగా పాలస్తీనా ఖైదీల విడుదలను నిరవధికంగా అలస్యం చేస్తున్నట్లు ప్రకటించింది. దీన్ని హమాస్ కొట్టిపడేసిం ది. అంతేకాక.. రెండోదశ కాల్పుల విరమణ చర్చలపై మిలిటెంట్ సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కాల్పుల విరమణను గాడిలో పెట్టేందుకు మధ్యవర్తులు (ఈజిప్టు, ఖతార్ దేశాలు) ప్రయత్నించారు. అందులో భాగంగా ప్రతినిధుల బృందంలోని అధికారులు మంగళవారం ఈజిప్టులో చర్చలు జరిపారు. ఈ చర్చల్లో మరో నలుగురు బందీల మృతదేహాల అప్పగింతకు సంస్థ అంగీకరించింది. పాలస్తీనా ఖైదీలను విడుదల చేసేందుకు టెల్అవీవ్ సైతం ఒప్పుకున్నట్లు హమాస్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఇటీవల ఇజ్రాయెల్-హమాస్ల మధ్య తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా తమ చెరలో ఉన్న 34 మందిలో 33 మంది బందీలకు హమాస్ స్వేచ్ఛ కల్పించాలి. ప్రతిగా దాదాపు 1700 మందికి పైగా పాలస్తీనీయులకు తమ జైళ్ల నుంచి ఇజ్రాయెల్ విముక్తి కల్పించాలి. ఈ తొలి దశ ఒప్పందానికి ఇంకొక్క విడత బందీల మార్పిడి మాత్రమే మిగిలిఉండగా.. కాల్పుల విరమణలో కొంత నీలినీడలు అలుముకున్నాయి. తాజా చర్చల్లో అవి తొలగిపోయి.. మరోవిడత బందీల విడుదలకు ఒప్పందం కుదిరింది.

# అమెరికా ఆఫర్‌కు ఉక్రెయిన్ ఓకే!



ఉక్రెయిన్- రష్యాల మధ్య యుద్ధాన్ని ముగించేందుకు కీవ్ లోని అరుదైన ఖనిజాల ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఈ ప్రతిపాదనకు తొలుత అంగీకరించని ఉక్రెయిన్ తాజాగా ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. ఈమేరకు ఆ దేశానికి చెందిన ఓ సీనియర్ అధికారి అంతర్జాతీయ మీడియాకు తెలిపి నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ట్రంప్ ప్రతిపాదనకు సవరణలు చేసిన అనంతరం ఈ ఒప్పందాన్ని అంగీకరించినట్లు ఆ అధికారి తెలిపారు. దీని కారణంగా సానుకూల ఫలితాలు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ట్రంప్ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఉక్రెయిన్ శాంతి చర్చలపై మాట్లాడేటప్పుడు ఖనిజాల ఒప్పందంపై సంతకం చేసేందుకు వచ్చే వారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అగ్రరాజ్యానికి రానున్నట్లు ఆయన వెల్లడించారు. అయితే, ట్రంప్ జెలెన్ స్కీ భేటీపై కీవ్ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఉక్రెయిన్‌లోని అరుదైన ఖనిజాలతో పాటు చమురు, గ్యాస్, పోర్టులు, మౌలిక సదుపాయాలు సహా ఆ దేశంలోని సగభాగం సహజ వనరులపై తమకు అధిపత్యం ఇవ్వాలని అమెరికా కోరింది. అయితే అగ్రరాజ్యం ఉక్రెయిన్ నుంచి కోరుతున్న మొత్తం రెండో ప్రపంచయుద్ధం తర్వాత జర్మనీ, జపాన్లపై విధించిన ఆంక్షల కంటే ఎక్కువని బ్రిటన్ వార్తా సంస్థ పేర్కొంది. ఈ ఒప్పందం కుదిరితే.. ఉక్రెయిన్లో భవిష్యత్ పెట్టుబడి ప్రాజెక్టుల నిబంధనలను నిర్ణయించడంలో అమెరికన్ ఫండ్ నియంత్రణ సాధించే అవకాశం ఉన్నట్లు బ్రిటన్ పత్రిక తెలిపింది. ఏదిధంగా చూసినా, దీనివల్ల యూఎస్కే ఎక్కువ మేలు చేకూరుతుంది. ఇటీవల ఈ ఒప్పందం గురించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ.. ఉక్రెయిన్కు తాము 500 బిలియన్ డాలర్ల డీలు ప్రతిపాదించా మన్నారు. దానికి జెలెన్స్కీ సైతం అంగీకరించారని తెలిపారు. తమకు ఖనిజాలు లభిస్తే.. ఆ దేశానికి అవసరమైన వాటిని అందిస్తామన్నారు. మరోవైపు.. 'వాషింగ్టన్ ఇచ్చింది 100 బిలియన్ డాలర్లయితే.. 500 బిలియన్ డాలర్లకు ఒప్పందం అడగకూడదు' అం టూ జెలెన్స్కీ కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో తాజాగా ఉక్రెయిన్ ట్రంప్ డీల్ అంగీక రించడం గమనార్హం.

# విదేశీ పర్యాటకులకు కిమ్ సర్కార్ అనుమతి!



ప్యాంగ్యాంగ్: ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ పర్యాటక రంగంపై దృష్టి సారించారు. పర్యాటకాన్ని పునరుద్ధరించేందుకు కిమ్ సర్కార్ సన్నద్ధమైనట్లు పలు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దాదాపు ఐదేళ్లలో తొలిసారిగా విదేశీ పర్యటకులను కిమ్ సర్కార్ తమ దేశంలోకి అనుమతిస్తున్నట్లు తెలిపాయి. కొన్ని వారాల క్రితం విదేశీయులు ఉత్తర కొరియాలో పర్యటించారని.. ప్రస్తుత దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దేందుకు ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు నిపుణు లు అభిప్రాయం వ్యక్తం చేశారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించి విదేశీ మారక నిల్వలను పెంచుకోవడంపై దృష్టి పెడుతున్నట్లు పేర్కొన్నారు. కిమ్ సర్కార్ నిర్ణయం తో యూకే, కెనడా, న్యూజిలాండ్, ఫ్రాన్స్, జర్మనీ, చైనా వంటి దేశాల నుంచి అనేక మంది పర్యటకులు ఉత్తర కొరియా వచ్చేందుకు సిద్ధమవుతున్నారని కొరియా టూర్స్ జనరల్ మేనేజర్ ఒకరు పేర్కొన్నారు. కరోనా మహమ్మారి కారణంగా 2020 నుంచి ఉత్తర కొరియా పర్యాటకంపై నిషేధం విధించింది. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ విదేశీయు లను అనుమతిస్తోంది. అయితే.. గతేడాది రష్యా నుంచి దాదాపు 100 మంది పర్యా టకులను దేశంలోకి కిమ్ సర్కార్ అనుమతించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. రష్యా పర్యాటకులు మినహా దాదాపు ఐదేళ్ల కాలంలో విదేశీ పర్యాటకులను అనుమతించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

# ఎలాన్ మస్క్‌కు షాక్..

## 21 మంది డోజ్ ఉద్యోగుల మూకుమ్మడి రాజీనామా



వాషింగ్టన్: ఫెడరల్ ఉద్యోగులను తొలగించే ప్రక్రియలో భాగస్వాములం కాలేమం టూ ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్లో పనిచేస్తున్న 21 మంది సివిల్ సర్వీస్ ఉద్యోగులు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. కీలకమైన సివిల్ సర్వీస్ ఉద్యోగుల తొలగింపునకు తమ సాంకేతిక నైపుణ్యాలను వినియోగించలేమని స్పష్టం చేశారు. మూకుమ్మడిగా ఇంజినీర్లు, డేటా సైంటిస్టులు, ప్రొడక్ట్ మేనేజర్లు ఇలా రాజీనామా చేయ డం మస్క్‌తో పాటు అధ్యక్షుడు ట్రంప్ నకు షాకేనని భావిస్తున్నారు. 'మేం అమెరికన్ ప్రజలకు సేవ చేయడానికి ప్రతిజ్ఞ చేశాం. అధ్యక్ష పాలనా వ్యవస్థల్లో రాజ్యాంగ విలు వలను నిలబెడతామని ప్రమాణం చేశాం' అని సంయుక్త రాజీనామా లేఖలో ఉద్యోగులు పేర్కొన్నారు. ఫెడరల్ ప్రభుత్వ సైజును తగ్గించేందుకు మస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటైన డోజ్‌లో రాజకీయ ఉద్దేశాలున్న వారే అధికంగా ఉన్నారని, లక్ష్య సాధనలో వారికి నైపుణ్యం గానీ, అనుభవంగానీ లేవని ఆరోపించారు.

డోజ్ రద్దు చేసిన కాంట్రాక్టుల్లో 40% నిరుపయోగమే

అధికారంలోకి రాగానే ట్రంప్ ఏర్పాటు చేసిన ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ రద్దు చేసిన కాంట్రాక్టుల్లో 40 శాతం నిరుపయోగమేనని తేలింది. వాటివల్ల ఖజానాకు నిధులు ఆదా అయ్యేదేమీ లేదని వెల్లడైంది. గత వారం నాటికి 1,125 కాంట్రాక్టులను డోజ్ రద్దు చేసింది. వాటిలో 417 కాంట్రాక్టుల రద్దు వల్ల ప్రయోజనం లేదని తేలింది. ఇప్పటికే పూర్తిగా నిధులను ఖర్చు చేయడం దీనికి కారణమని వెల్లడైంది.

# సూడాన్‌లో కుప్పకూలిన సైనిక విమానం

*- 46 మంది దుర్మరణం*



సూడాన్‌లో మంగళవారం ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. వాడి సయిన్నా వైమానిక స్థావరం నుంచి ఓ సైనిక విమానం టేకాఫ్ అయిన కాసేపటికే నివాసాల మధ్య కుప్పకూలింది. ఈ ఘటనలో 46 మంది సైనిక సిబ్బందితో పాటు పలువురు పౌరులు సైతం ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పది మందికి పైగా గాయపడినట్లు అధికారులు బుధవారం వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలు మాత్రం తెలియరాలేదని.. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఘటనా స్థలంలో ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సూడాన్‌పై పట్టు కోసం సైన్యం, పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ మధ్య కొనసాగుతున్న అంతర్యు ద్ధం ఇటీవల తీవ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో న్యాలా ప్రాంతంలో ఇటీవల ఓ సైనిక విమానాన్ని కూల్చివేసినట్లు దార్ఫర్ పశ్చిమ ప్రాంతాన్ని నియంత్రిస్తున్న ఆర్ ఎస్ఎఫ్ ప్రకటించింది. అయితే ప్రస్తుత ప్రమాదానికి ఈ ఘర్షణ లకు సంబంధం ఉందా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.

# నిఘా చాట్ టూల్‌లో అసభ్యకర సందేశాలు

*- ఇంటెలిజెన్స్ అధికారులపై వేటు*

అమెరికాలో 100 మందికి పైగా ఇంటెలిజెన్స్ అధికారులపై వేటు వేసేందుకు నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ సిద్ధమయ్యారు. ఈ ఏజెన్సీకి చెందిన చాట్ టూల్‌ను అసభ్యకరమైన సందేశాలకు వేదికగా మార్చుకున్నారనే ఆరోపణలే ఇందు కు కారణమని తెలుస్తోంది. ప్రభుత్వ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన ఈ చాట్ టూల్‌లో అతి సున్నితమైన అంశాలను చర్చించేందుకు వినియోగిస్తారు. అయితే, దీన్ని కొందరు అధికారులు అసభ్యకరమైన సందేశాలకు వేదికగా మార్చుకున్నట్లు ఇంటెలిజెన్స్ అధికా రులు ఇటీవల గుర్తించారు. తాజాగా ఆయా అధికారులపై చర్యలు తీసుకుంటున్నట్లు మంగళవారం ఫాక్స్ న్యూస్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తులసీ గబ్బార్డ్ పేర్కొన్నారు. 'ఇందు లో పాల్గొన్న 15 ఏజెన్సీలకు చెందిన 100 మందికి పైగా అధికారులపై చర్యలు తీసు కుంటున్నాం. వారి భద్రతా క్లియరెన్స్‌ను సైతం తొలగించాలని ఆదేశాలు జారీ చేశాం. ఇది ఏజెన్సీ నమ్మకాన్ని, వృత్తిపరమైన నియమాలను ఉల్లంఘించడమే' అని ఆమె పేర్కొ న్నారు. ఈ అసభ్యకరమైన సంభాషణలో పాల్గొన్న అధికారులను శుక్రవారానికి గుర్తించా లని ఆమె జారీ చేసిన మెమోను ఏజెన్సీ కార్యాలయ ప్రతినిధి ఎక్స్ పోస్టు చేశారు. ఇక, ప్రభుత్వ చాట్ టూల్‌ను కొందరు వ్యక్తులు అసభ్యకరమైన వాటికి వినియోగించడాన్ని సహించేది లేదని ఎన్ఎస్ఏ పేర్కొంది. వారిని బాధ్యతల నుంచి తొలగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్ఎస్ఏ, డీఎన్ఐలు ఎక్స్ ద్వారా వెల్లడించాయి. ఇదిలా ఉండగా.. ఈ విషయాన్ని తొలుత హక్కుల కార్యకర్త క్రిస్టోఫర్ రూఫో గుర్తించారు. ట్రాన్స్‌జెండర్లకు చెందిన సందేశాలు ప్రభుత్వ చాట్ టూల్‌లోని ఇంటర్ లింక్‌లో కనిపించినట్లు రూఫో పేర్కొన్నారు.




# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్..

# టాప్5లోకి దూసుకెళ్లిన కోహ్లీ

ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తిరిగి టాప్-5కి చేరుకున్నాడు. ఒక స్థానం మెరుగుపరుచుకుని ఐదో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఇక బాబర్ అజామ్, శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్ వరుసగా మొదటి నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. యంగ్ క్రికెటర్ శ్రేయస్ అయ్యర్ 9వ ర్యాంకులోనే కొనసాగుతుండగా, కేఎల్ రాహుల్ రెండు స్థానాలు మెరుగై 15వ ర్యాంక్‌కు చేరుకున్నారు.

మరోవైపు, బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో శ్రీలంక స్టార్ స్పిన్నర్ మహీశ్ తీక్షణ టాప్ పొజిషన్‌లో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో రషీద్ ఖాన్, కుల్‌దీప్ యాదవ్ ఉన్నారు. అయితే గాయం నుంచి కోలుకుని ప్రస్తుత జట్టులో రాణిస్తున్న టీమ్ఇండియా స్టార్ మహ్మద్ సిరాజ్ మాత్రం రెండు స్థానాలకు దిగజారి 12వ ర్యాంకుకు పడిపోగా, షమి ఒక స్థానం మెరుగై 14వ ర్యాంకులో నిలిచాడు.

ఇదిలా ఉండగా, ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో టాప్-10లో ఈ సారి ఎటువంటి మార్పులు లేవు. అఫ్గానిస్థాన్ స్టార్ క్రికెటర్ మహ్మద్ నబీ టాప్ పొజిషన్‌లో ఉండగా, రవీంద్ర జడేజా 9వ ర్యాంకులో కొనసాగుతున్నారు. న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ మైకేల్ బ్రాస్‌వెల్ ఏకంగా 26 స్థానాలు ఎగబాకి 11వ ర్యాంక్‌కు చేరుకున్నాడు.

***సెంచరీ వల్లే!***

టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. కొంతకాలంగా తనపై వస్తున్న విమర్శలకు విరాట్ అద్భుత శతకంతో సమాధానమిచ్చాడు. 100 (116 బంతుల్లో) అదరగొట్టాడు. విరాట్‌కు వన్డేల్ల ఇది 52వ సెంచరీ కాగా, ఓవరాల్‌గా 82వ అంతర్జాతీయ శతకం. ఈ లిస్ట్‌లో విరాట్ కంటే ముందు సచిన్ తెందూల్కర్ (100 సెంచరీలు) ఒక్కడే ముందున్నాడు. ఈ మ్యాచ్‌లోనే విరాట్ మరో ఘనత సాధించాడు. ఇప్పుడా స్కోరే తన ర్యాంకింగ్స్ మెరుగుపడేందుకు దోహదపడిందని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు.

కాగా, ఈ మ్యాచ్‌లో టీమ్ఇండియా 6 వికెట్ల తేడాతో నెగ్గింది. ఈ విజయంలో విరాట్ సెంచరీతో కీలక పాత్ర పోషించింది. వన్ డౌన్‌లో క్రీజులోకి వచ్చిన విరాట్ మ్యాచ్ పూర్తి చేశాడు. ఈ క్రమంలోనే కెరీర్‌లో 52వ సెంచరీ నమోదు చేశాడు. ఓవరాల్‌గా విరాట్‌కు ఇది 82వ అంతర్జాతీయ శతకం.

# ఉత్కంఠ పోరులో అఫ్ఘాన్ విజయం

**- ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్ నుంచి ఇంగ్లాండ్ ఔట్**

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా తాజాగా జరిగిన చావోరేవో మ్యాచ్ లో ఇంగ్లాండ్ పై అఫ్ఘానిస్థాన్ గెలిచింది. హోరాహోరీగా సాగిన ఈ ఉత్కంఠ పోరులో 8 పరుగులు తేడాతో గెలిచింది. తద్వారా గ్రూప్ బీలో సెమీఫైనల్ రేసులో నిలిచింది. ఇక ఓటమితో సెమీస్ రేసు నుంచి నిష్క్రమించింది ఇంగ్లాండ్.

326 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ లో జో రూట్ అద్భుత సెంచరీతో మెరిసినా వృథా అయిపోయింది. 90 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మొత్తంగా 111 బంతుల్లో 11 ఫోర్లు 1 సిక్స్ సాయంతో 120 పరుగులు చేశాడు. బెన్ డకెట్ (38), జోస్ బట్లర్ (38), హ్యారీ బ్రూక్ (25) మిగతా వారు పర్వాలేదనిపించారు.




అంతకుముందు బ్యాటింగ్ చేసిన అఫ్ఘానిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 325 పరుగులు చేసింది. ఇబ్రహీం జద్రాన్ (146 బంతుల్లో 12 ఫోర్లు, 6 సిక్స్‌ల సాయంతో 177 పరుగులు) దుమ్మురేపాడు. అతడితో పాటు అజ్మతుల్లా ఒమర్జాయ్ (31 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌ల సాయంతో 41 పరుగులు), మహమ్మద్ నబీ (24 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌ల సాయంతో 40 పరుగులు), హష్మతుల్లా షాహిది (67 బంతుల్లో 3 ఫోర్ల సాయంతో 40 పరుగులు) చేశారు. జోఫ్రా ఆర్చర్ (3/64) దెబ్బకు అఫ్ఘాన్ 37 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లోకి వెళ్లినా.. జద్రాన్ ధనాధన్ ఇన్నింగ్స్ తో భారీ స్కోర్ చేసింది. లివింగ్ స్టోన్ 2, జేమీ ఓవర్టన్, రషీద్ చెరో వికెట్ తీశారు.

# భారీ శతకంతో అఫ్ఘాన్ బ్యాటర్ సంచలనం

**- ఛాంపియన్స్ ట్రోఫీలోనే రికార్డ్ స్కోర్**




ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్ తో జరుగుతోన్న మ్యాచులో అఫ్ఘానిస్థాన్ బ్యాటర్ ఇబ్రహీం జద్రాన్ ( 146 బంతుల్లో 12 ఫోర్లు, 6 సిక్స్ ల సాయంతో 177బీ) భారీ శతకంతో సంచలనం సృష్టించాడు. దీంతో అఫ్గానిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 325 పరుగులు సాధించింది.

**ఛాంపియన్స్ ట్రోఫీలోనే రికార్డ్ స్కోరు..**

జద్రాన్ కూడా తన ఇన్నింగ్స్ స్కోర్ తో ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలోనే అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. అంతకుముందు రీసెంట్ గా జరిగిన మ్యాచ్ లో ఇంగ్లాండ్ ప్లేయర్ బెన్ డకెట్ (165) సాధించిన రికార్డును బ్రేక్ చేశాడు.

**ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక వ్యక్తిగత స్కోర్లు ఇవే..**

***ఇబ్రహీం జద్రాన్ - 177 (ప్రస్తుత సీజన్ లో)***
***బెన్ డకెట్ - 165 (ప్రస్తుత సీజన్‌లో)***
***నాథన్ ఆస్టల్ - 145 నాటౌట్***
***ఆండీ ఫ్లవర్ - 145***
***గంగూలీ - 141 నాటౌట్***
***సచిన్ తెందుల్కర్ - 141***
***గ్రేమీ స్మిత్ - 141***
***జో రూట్-120 (ప్రస్తుత సీజన్‌లో)***

**రెండు ఐసీసీ ఈవెంట్లలో సెంచరీలు..**

రెండు ఐసీసీ వన్డే టోర్నీల్లోనూ సెంచరీలు బాదిన తొలి అఫ్ఘానిస్థాన్ క్రికెటర్ గా నిలిచాడు ఇబ్రహీం జద్రాన్. గతంలో 2023 వన్డే ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియాపై 129 నాటౌట్ అద్భుత శతకం చేశాడు. ఇప్పుడు తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీలో సెంచరీ సాధించాడు.

**తన రికార్డ్ తానే బ్రేక్..**

వన్డేల్లో ఆఫ్ఘానిస్థాన్ తరపున అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగానూ నిలిచాడు ఇబ్రహీం జద్రాన్. గతంలోనూ (2022లో) అతడే శ్రీలంకపై 162 పరుగులు చేశాడు. ఇప్పుడు దాన్ని బ్రేక్ చేశాడు.

# విదర్భ జోరు..

# రంజీ ట్రోఫీలో సెంచరీతో చెలరేగిన 21 ఏళ్ల మలేవార్



*ప్రస్తుతం రంజీ ట్రోఫీ ఫైనల్ రసవత్తరంగా సాగుతోంది. నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ స్టేడియం వేదికగా సాగుతోన్న ఈ తుది సమరంలో కేరళ - విదర్భ హోరాహోరీగా పోటీపడుతున్నాయి. అయితే ఇప్పుడీ రంజీ ట్రోఫీ ఫైనల్‌తో మరో కొత్త యంగ్ స్టార్ పుట్టుకొచ్చాడు. అతడే 21 ఏళ్ల డానిష్ మలేవార్. ఇప్పటికే క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్ లో అదిరే ప్రదర్శనతో అందరి దృష్టి ఆకట్టుకున్న అతడు... ఇప్పుడు ఫైనల్ లోనూ కళ్లు చెదిరే ప్రదర్శన చేస్తున్నాడు. తాజాగా సూపర్ సెంచరీతో ప్రత్యర్థి జట్టుపై చెలరేగాడు. దీంతో ఇప్పుడు అందరూ అతడి గురించే తెగ మాట్లాడుకుంటున్నారు.*

*క్వార్టర్, సెమీఫైనల్‌లో హాఫ్ సెంచరీ..*

*రీసెంట్ గానే డానిష్ మలేవార్ రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ లో తమిళనాడుపై (75, డక్) హాఫ్ సెంచరీ బాది మెరిశాడు. ఆ తర్వాత సెమీ ఫైనల్ లోనూ ముంబయి జట్టుపై (79,29) అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే ఇప్పుడు కేరళతో ఆడనున్న ఫైనల్ లో అతడిపై అంచనాలు కాస్త పెరిగాయి. అందుకు తగ్గట్టే ఇప్పుడు అతడు శతకంతో చెలరేగి ప్రదర్శన చేశాడు.*

*ఇంతకీ డానిష్ మలేవార్ ఎవరంటే?*

*ఇప్పటివరకు అతడు 2024-25 రంజీ సీజన్ లో 14 ఇన్నింగ్స్ లో 52.74 సగటుతో 673 పరుగులు చేశాడు. తీవ్ర ఒత్తిడి పరిస్థితుల్లోనూ మంచి బ్యాటింగ్ టెక్నిక్స్ తో నిలకడగా ఆడుతూ ఆకట్టుకుంటున్నాడు. అయితే డానిష్ మలేవార్ తన ఫస్ట్ క్లాస్ అరంగేట్రం.. ఈ రంజీ సీజన్ ఫస్ట్ హాఫ్ లో ఆంధ్ర జట్టుపై చేశాడు. అలా వచ్చీ రాగానే అతడు తన రెండో ఇన్నింగ్స్ లో మూడో స్థానంలో బ్యాటింగ్ కు దిగి 61 పరుగులు చేశాడు. అనంతరం 56,42,59 వరుసగా మూడు ఇన్నింగ్స్ లో బాదాడు. ఈ క్రమంలోనే తన ఫస్ట్ క్లాస్ హండ్రెడ్ ను (115) గుజరాత్ పై బాదాడు.*

*మా నాన్న ఎంతో కష్టపడి..*

*డానిష్ విదర్భ నాగ్ పూర్ లో జన్మించాడు. అతడు తండ్రి పేరు విష్ణు. ఆయన క్రికెట్ అభిమాని. తనకు పెళ్లి అయినప్పుడు కొడుకు పుడితే అతడిని క్రికెటర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. అందుకు తగ్గట్టే కొడుకును క్రికెట్ వైపు నడిపిస్తూ ప్రోత్సాహిస్తున్నాడు.*

*"మా నాన్న నేను క్రికెటర్ అవ్వాలని ఎప్పుడూ కలలు కనేవాడు. అలా నేను నా ఏడేళ్ల వయసులో అకాడమీలో చేరాను. మా నాన్న ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూనే నన్ను క్రికెట్ వైపు నడిపించాడు. క్రికెట్ కు సంబంధించి నాకు కావాల్సినవి సమకూర్చాడు. నా జూనియర్ డేస్ లో కొంతమంది వాళ్లు వాడిన బ్యాట్స్, ప్యాడ్స్, గ్లోవ్స్ కూడా ఇచ్చేవారు. నేను అండర్ 19లోకి వచ్చాకే నాకు డబ్బు రావడం మొదలైంది అని మలేవార్" చెప్పుకొచ్చాడు. కాగా, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ నాగ్ పూర్ వేదికగానే జన్మించిన సంగతి తెలిసిందే. ఈ నాగ్ పూర్ అటు విదర్భ, ఇటు మహారాష్ట్ర.. రెండింటిలోనూ భాగమే*

చైతన్య రథం
సినిమా
గురువారం 27 ఫిబ్రవరి 2025 14

## తెలుగులోనూ 'చావా'

విక్కీ కౌశల్, రష్మిక లీడ్ రోల్స్‌లో చేసిన చిత్రం 'చావా'. బాక్సాఫీస్ వద్ద వసూళ్లతో దూసుకెళ్తోన్న ఈ సినిమా తెలుగు డబ్బింగ్ వర్షన్ రిలీజుకు రంగం సిద్ధమైంది. గీతా ఆర్ట్స్ సంస్థ ఈమేరకు పోస్ట్ పెట్టింది. గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ పతాకంపై మార్చి 7నుంచి'ఛావా' తెలుగు వర్షన్ ప్రేక్షకులకు అందుబాటులో ఉండ నుందని వెల్లడించింది. వెండితెర వేదికగా ఈ చిత్రాన్ని వీక్షించాలని ప్రేక్షకులను కోరింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ మహా రాజ్ జీవితం ఆధారంగా రూపొందిన చిత్రమే 'చావా'. శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్,ఆయన భార్య యేసుబాయి పాత్రలో రష్మిక నటించారు. శంభాజీ కథలో కీలకమైన ఔరంగజేబు పాత్రను అక్షయ్‌ఖన్నా పోషించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చి విశేష ఆదరణ ను సొంతం చేసుకుంది. ఎన్టీఆర్ వాయిస్ ఓవర్లో ఈ సినిమా డబ్బింగ్ వర్షన్ విడు దల కానుందని ఇటీవల ప్రచారం జరిగిం ది. అయితే అందులో ఎలాంటి నిజం లేదని సమాచారం. లక్ష్మణ్ ఉటేకర్ దర్శ కత్వం వహించిన ఈ చిత్రంలో భాగం కావడంపై విక్కీ సంతోషంవ్యక్తం చేశారు. పోరాట యోధుడి కథలో నటించడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ పాత్రలో యాక్ట్ చేస్తున్నప్పుడు ఆయన ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నట్టు టీమ్ వెల్లడించింది.



ఓ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరణలో విక్కీ చేతులను రాత్రంతా తాళ్లతో కట్టేయాల్సి వచ్చిందని.. ఆ సీన్ తర్వాత సుమారు నెలన్నరపాటు ఆయన విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చిందని తెలిపింది. శంభాజీ ప్రమాణ స్వీకారానికి సంబంధిం చిన సన్నివేశం షూట్ చేసినప్పుడు విక్కీ భావోద్వేగానికి గురైనట్టు చెప్పింది.

## బ్లో అప్

ఐశ్వర్య మీనన్



## మళ్లీ.. థియేటర్లకు 'ఆదిత్య 369'



టాలీవుడ్ సీనియర్స్‌లో ప్రయోగాలు ముందుండే హీరో నందమూరి బాలకృష్ణ. ప్రయోగాల ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ.. ఎప్పటికప్పుడు బాలయ్య నుంచి ఏదోక కొత్తదనం ఇస్తారన్న నమ్మకం ఆడియన్స్‌లో ఎప్పటికీ ఉంటుంది. అలా బాలయ్య కెరీర్‌లో చేసిన ఎన్నో ఇంట్రెస్టింగ్ చిత్రాల్లో ఇండియాస్ ఫస్ట్ ఎవర్ సై ఫై చిత్రం "ఆదిత్య 369" ఒకటి. దర్శకులు సింగీతం శ్రీనివాసరావు తెరకెక్కించిన ఆవుట్ ఆఫ్ ది బాక్స్ టైం ట్రావెల్ డ్రామా అప్పట్లో రికార్డులు తిరగరాసింది. అయితే ఈ సినిమా ఇపుడు మళ్లీ రీ రిలీజ్ అయ్యేందుకు సిద్ధమవుతుంది. మహా శివరాత్రి కానుకగా మేకర్స్ ఈ చిత్రాన్ని ఈ ఏడాది వేసవి కానుకగా తీసుకొస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. టీవీలో వచ్చినప్పుడే ఎన్నోసార్లు రిపీట్స్‌లో చూసిన ఆడియెన్స్ ఉన్నారు. మరి బిగ్ స్క్రీన్‌పై ఈ సినిమాకి ఎలాంటి వెల్కమ్ ఈ తరం నుంచి అందుతుందో చూడాలి.

## మరి.. దర్శకుడి సంగతేంటి?

సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రణబీర్ కపూర్ హీరోగా నటించిన సినిమా 'యానిమల్. ఈ చిత్రం భారీ విజయాన్ని సొంతం చేసుకొని మంచి కలెక్షన్లు సాధించింది. అయితే, సినిమాపై కొందరు సినీ ప్రముఖులు విమర్శలు కురిపించిన సంగతి తెలి సిందే. తీవ్ర హింస, పలు సన్నివేశాల్లో స్త్రీని తక్కువగా చూపించడంపై అస హనం వ్యక్తంచేశారు. తాజాగా దీనిపై ఓ ఇంటర్వ్యూలో సందీప్ వంగా స్పందించారు. హీరోను ఎవరూ విమ ర్శించలేదన్నారు. అలాగే దీని సీక్వెల్ గురించి అప్డేట్ పంచుకున్నారు.

'యానిమల్'ను విమర్శించినవారంతా రణబీర్‌ను తెలివైన వ్యక్తిగా అభివర్ణించా రు. ఎవరూ హీరోను విమర్శించలేదు. నాకు ఈ విషయంలో అసూయ లేదు. కానీ.. విషయమేంటంటే.. 'రణ్ బీర్ తెలివైన వ్యక్తే.. మరి రచయిత, దర్శకుడి పరిస్థితేంటి? నాకు ఈ తేడా ఇప్పటికీ అర్థంకాలేదు. వారంతా రణబీర్‌తో కలిసి పనిచేయాలనుకుంటున్నారని నాకు స్పష్టంగా అర్థమైంది. నేను పరిశ్రమకు కొత్త కాబట్టి నన్ను విమర్శించడం చాలా సులభం. ఒక నిర్మాత సినిమా తీయడానికి రెండు మూడేళ్లు పడుతుంది. ఆ సమయంలో హీరో 5 సినిమాలైనా చేయగలడు. యానిమల్‌ను విమర్శించిన వారంతా రణబీర్‌తో సినిమా చేయాలనుకుంటు న్నారు కాబట్టే అతడిని ఏమీ అనలేదు. ఇది నిజం" అని వ్యాఖ్యానించారు.

యానిమల్ భారీ విజయాన్ని అందుకోవడంతో యాక్షన్ ప్రియులంతా దీని సీక్వెల్ కోసం ఎదురుచూస్తున్నారు. 'యానిమల్ పార్క్' అనే టైటిల్‌తో సీక్వెల్ రానుంది. తాజాగా దీనిగురించి సందీప్ మాట్లాడారు. "మూడు భాగాలుగా తీయాలనుకుంటున్నా. స్క్రిప్ట్ రాసుకున్నప్పుడే ఈ ఆలోచన ఉంది. యానిమల్ పార్క్‌లో రణబీర్ ద్విపాత్రాభినయం చేయనున్నారు. హీరో, విలన్ రెండుగా అలరించనున్నారు" అని చెప్పారు.



## 'హిట్-3' స్టయిల్లోనే 'ప్యారడైజ్' ట్రీట్

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోస్‌లో నాచురల్ స్టార్ నాని ఒకరు. నాని హీరోగా చేస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో ఒక్కసారిగా సాలిడ్ హైప్‌ని అందుకున్న చిత్రం "హిట్ 3". తాను పరిచయం చేసిన యువ దర్శకుడు శైలేష్ కొలను కాంబినేషన్‌లో తెరకెక్కించిన చిత్రం నుంచి వచ్చిన టీజర్ క్రేజీ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత మళ్లీ తాను పరిచయం చేసిన మరో యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయికలో చేస్తున్న భారీ చిత్రం "ది ప్యారడైజ్" ట్రీట్‌ని కూడా లాక్ చేశారు. అయితే దీనిని హిట్ 3 ఫార్మాట్‌లోనే అనౌన్స్ చేశారు. హిట్ 3 టీజర్‌ని 'సర్కార్ లాఠీ' అంటూ ప్రమోట్ చేయగా.. ఇపుడు ప్యారడైజ్ మేకర్స్ గ్లింప్స్‌ని ఒక 'రా స్టేట్మెంట్' అంటూ పోస్ట్ చేశారు. దీనితో రానున్న స్టేట్మెంట్ గట్టిగానే ఉండేలా ఉందని చెప్పాలి. ఇక చిత్రం తాలూకా గ్లింప్స్ మార్చ్ 3న రాబోతుంది. చిత్రానికి సంగీత దర్శకుడు అనిరుథ్ సంగీతం సమకూరుస్తున్న సంగతి తెలిసిందే.



## వర్క్‌షాప్.. ఓ మంచి అనుభవం

పవన్ కల్యాణ్‌తో కలిసి 'హరి హర వీరమల్లు' అంటూ సందడి చేసేందుకు సిద్ధమయ్యారు నిధి అగర్వాల్. తాజాగా ఈ సినిమాలోని 'కొల్లగొట్టినాదిరో..' పాటను విడుదల చేసిన విషయం తెలిసిందే. అందులో పవన్, నిధిల కెమిస్ట్రీ అందరినీ ఆకట్టుకుంది. దీనిపై నిధి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పవన్ కల్యాణ్ ఈ సినిమాలోని ప్రతీ అంశాన్ని దగ్గరుండి పరిశీలించారని చెప్పారు. "మేము హరి హర వీరమల్లు కోసం రెండేళ్లుగా వర్క్ చేస్తున్నాం. 'కొల్లగొట్టినాదిరో..' లిరికల్ సాంగ్‌లో నటీనటులతో, సాంకేతిక నిపుణులతో పవన్ మాట్లాడుతున్న చిత్రాలు మీరు చూశారు.

ఈ సినిమా కోసం ఆయన స్క్రిప్ట్ వర్క్ నుంచి ప్రతీ అంశాన్ని పరిశీలించారు. ఆయన పాత్ర కోసమే కాకుండా డైలాగ్స్ కోసం కూడా వర్క్ చేశారు. ఇందులోని పాత్రల కోసం నేను, పవన్ ఇద్దరం రిహార్సల్స్ చేశాం. సన్నివేశాల గురించి చర్చించుకున్నాం. అలా రిహార్సల్స్ చేస్తే చిత్రీకరణ సులభమవుతుంది. షూట్ సజావుగా జరిగితే సమయం వృథా కాదు. వర్క్‌షాప్ ఒక మంచి అనుభవాన్ని ఇచ్చింది" అని నిధి అన్నారు.

క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకులుగా పవన్ కల్యాణ్ హీరోగా పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రమే 'హరి హర వీరమల్లు'. 17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా సినిమా ముస్తాబవుతోంది. రెండు పార్టులుగా విడుదల కానుండగా.. తొలి భాగం 'హరిహర వీరమల్లు పార్ట్1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది.